ANN తెలుగు
Follow: @ANNTELUGU
03-09-2025
# మహా పత్రిక
బుధవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 270 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



# కేంద్రం చేతిలో కాళేశ్వరం

## సీబీఐకి కేసు అప్పగిస్తూ రాష్ట్ర సర్కారు లేఖ


**కేంద్రం అంగీకరిస్తూ నోటిఫికేషన్ ఇస్తేనే విచారణ**

**సీబీఐ విచారణలో ట్విస్ట్ లు**

**హైదరాబాద్, మహా:** కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించామని రాష్ట్ర ప్రభుత్వం అనుకుంటే సరిపోదని, కేంద్రం అంగీకరించి సెక్షన్ 5 కింద మరో నోటిఫికేషన్ జారీ చేస్తేనే సీబీఐ ఈ కేసును చేపడుతుందని సిబిఐ మాజీ అధికారులు విశ్లేషిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకోవడమే కాకుండా, మంగళవారం రాష్ట్రంలో ప్రవేశానికి సీబీఐకి అనుమతినిచ్చింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022లో తెలంగాణలోకి సీబీఐని నిషేధిస్తూ ఉత్తర్వులు ఇవ్వగా.. దాన్ని తాజాగా సడలించారు. మిగతా 2లో

**టాప్ న్యూస్**

### కవితను కాంగ్రెస్‌లో చేర్చుకోం



- అది బీఆర్ఎస్ అంతర్గత వ్యవహారం
- కాళేశ్వరం అవినీతిలో కవితకు కూడా వాటా
- అవినీతిపరులందరినీ దూరం పెడతాం.. వారి తగాదాలతో సంబంధం లేదు
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

02

మొన్న కాళేశ్వరం కూలింది..

### నిన్న బీఆర్ఎస్ కూలింది



- కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలితే, బీఆర్ఎస్ మూడు ముక్కలైంది
- బీజేపీ ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్

02

### మునిసిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు?



- రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

02

SRI GOLD
TRUSTED GOLD BUYERS

**బంగారం ధరలు**

| | |
|---|---|
| 24 క్యారెట్ | 1,06,090 |
| 22 క్యారెట్ | 97,250 |
| సిల్వర్ (కేజీ) | 1,26,100 |



# కవితపై వేటు

## బీఆర్ఎస్ నుండి సస్పెన్షన్

## నేడు కవిత ప్రెస్ మీట్

- ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసే ఛాన్స్
- త్వరలో కొత్త రాజకీయపార్టీ
- భగ్గుమన్న జాగృతి కార్యకర్తలు
- సోషల్ మీడియాలో హరీష్ వర్సెస్ కవిత టీమ్ వార్
- కవిత సస్పెన్షన్ కు బీఆర్ఎస్ నేతల మద్దతు
- పార్టీ శ్రేయస్సే ముఖ్యమని కేసీఆర్ తెలియజేశారు - జనగామ ఎమ్మెల్యే పల్లా

“భారత రాష్ట్ర సమితి సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శులు సోమ భరత్ కుమార్, టి. రవీందర్‌రావు పేరిట ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్‌కి నష్టం కలిగించేలా ఉన్నాయని, అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోందని లేఖలో పేర్కొన్నారు. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

- మహా, హైదరాబాద్

వివరాలు 2లో

### వేటు అందుకే...

కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన జస్టిస్ పీసీ ఘోష్ రిపోర్ట్‌పై స్పందించిన కవిత.. హరీష్ రావు, సంతోష్ రావుల వల్లే కేసీఆర్ సీబీఐ విచారణ ఎదుర్కోవాల్సి వస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కవిత చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీకి తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉన్నాయని భావించిన కేసీఆర్ కవితను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇటీవలి కాలంలో కల్వకుంట్ల కవిత వ్యవహార శైలి సొంత పార్టీలోనే తీవ్ర వ్యతిరేకతకు కారణం అవుతూ వస్తోంది. ఆమె పార్టీ లైన్ దాటి వ్యాఖ్యలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీలో కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావుపై కవిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణం అయ్యాయి. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంట దెయ్యాలు ఉన్నాయంటూ గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అనంతరం మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై కవిత చేసిన వ్యాఖ్యలు మరింత వివాదాస్పదంగా మారాయి.



# ఉచిత విద్యుత్‌పై వైఎస్సార్ చెరగని ముద్ర

## ఆయన తీసుకొచ్చిన పథకాలు రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు

1300 కోట్ల రూపాయల మేర రైతుల బకాయిలను రద్దు చేశారు

వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా ప్రాణహిత చేవెళ్ల, ఎస్ఎల్‌బీసీ పూర్తి చేస్తాం

వైఎస్ రాజశేఖర రెడ్డి మెమోరియల్ అవార్డు 2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మహా:** దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రాణహిత చేవెళ్ల, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని గోదావరి, కృష్ణా నదులపై వైఎస్సార్ తలపెట్టిన ప్రాజెక్టులను పూర్తి చేయడమే కాకుండా వారి జీవితంలోని చివరి కోరిక నెరవేర్చే వరకు విశ్రమించకుండా పని చేస్తామని స్పష్టం చేశారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి మెమోరియల్ అవార్డు 2025 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, హర్యాన మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ శోధా, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయ విప్లవ పితామహుడు, పద్మశ్రీ సుభాష్ పాలేకర్‌కు, శ్రీ పద్మావతి వెంకటేశ్వర ఫౌండేషన్, కృష్ణసుధా అకాడమీ ఫర్ ఆగ్రో ఎకాలజీ వ్యవస్థాపకులు డాక్టర్ చదలవాడ సుధా, డాక్టర్ చదలవాడ నాగేశ్వర రావుకు డా. వైఎస్ రాజశేఖర రెడ్డి స్మారక తొలి పురస్కారాన్ని ముఖ్యమంత్రి అందజేశారు. మిగతా 2లో



### 120 దేశాల్లో మహేష్ - రాజమౌళి మూవీ రిలీజ్

కెన్యా మంత్రితో రాజమౌళి భేటీ

**మహా:** మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం ఎస్ ఎస్ ఎంబి29’ భారీ స్థాయిలో విడుదల చేసేందుకు రాజమౌళి ప్లాన్ చేశారు. కెన్యాలో షూటింగ్ చేస్తున్న సందర్భంగా.. ఆ దేశ మంత్రి ముసాలియా ముదావాదిని మూవీ టీమ్ మిగతా 2లో

# హైడ్రా@1070

## అందుబాటులోకి టోల్ ఫ్రీ నంబర్

**ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురైన, ప్రమాదాలు జరిగినా ఫిర్యాదు చెయ్యెచ్చు**

**హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడి**

**హైదరాబాద్, మహా:** హైడ్రాకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడానికి టోల్‌ఫ్రీ నంబరు 1070 అందుబాటులోకి వచ్చింది. 1070 నంబరుకు ఫోను చేసి ఫిర్యాదులు చేయవచ్చునని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. చెరువులు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ ద్వారా సమాచారాన్ని అందించవచ్చునని తెలిపారు. మిగతా 2లో



**స్టాక్ మార్కెట్**

| | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 80,157.88 |
| నిఫ్టీ ↗ | 24,579.69 |

**ఈరోజు చికెన్ ధరలు**

| | చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|---|
| 1 కేజీ రిటైల్ ధర ₹ | 190 | 230 | 250 |
| హోల్ సేల్ ధర ₹ | 170 | 210 | 220 |

**ఈరోజు గుడ్డు ధరలు**

| | 1 పీస్ ₹ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 5.3 | 159 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 5.3 | 159 |
| రిటైల్ గుడ్డు ధర | 5.62 | 168.54 |

# కేబినెట్‌లో మాజీ నక్సలైట్లు


## యువతను నక్సలిజం వైపు మళ్లించేందుకు కుట్ర

హోంమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న సీఎం పోలీసులకు గౌరవం ఇవ్వారా?

నక్సలిజాన్ని అణచివేయడంలో ప్రాణాలు అర్పించిన పోలీసులను గుర్తు పెట్టుకోరా?

కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహా:** కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ నక్సలైట్లు ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో ఉన్నారని హాట్ కామెంట్లు చేశారు. నక్సలిజం సిద్ధాంతాలను అంతం చేయలేమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం అమాయక గిరిజనులు, పోలీసుల త్యాగాలను అవమానపరచడమే అని ఫైర్ అయ్యారు. హోంమంత్రి బాధ్యతలు నిర్వర్తిస్తున్న ముఖ్యమంత్రి తెలంగాణ పోలీసులకు గౌరవం ఇవ్వారా? అని ప్రశ్నించారు. 'మీ పార్టీ (కాంగ్రెస్) నేతల కుటుంబ సభ్యులే నక్సలైట్ల చేతిలో ప్రాణాలు కోల్పోయారు. నక్సలిజాన్ని అణచివేయడంలో



తమ ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలను గుర్తు పెట్టుకోరా? నక్సలైట్‌ను పద్మ అవార్డులకు సిఫారసు చేశారు. మిగతా 2లో



# అవినీతి డైవర్షన్

## కవిత సస్పెన్షన్: డీకే అరుణ

కవిత సస్పెన్షన్‌ను కల్వకుంట్ల కుటుంబంలో అధికార పంచాయితీగా ఎంపీ డీకే అరుణ అభివర్ణించారు. ఆ కుటుంబంలో అందరిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. కవిత ఏకంగా జైలుకే వెళ్లి వచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి డైవర్షన్‌లో భాగంగానే కవిత సస్పెన్షన్. బీఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి'' అంటూ డీకే అరుణ వ్యాఖ్యానించారు.

# ఉత్తరాదిన దంచికొడుతున్న వర్షాలు

## యమునా నది ఉగ్రరూపం

**మహా:** ఉత్తరాది రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాల కారణంగా ఢిల్లీ, జమ్మూకశ్మీర్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, హర్యానాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల రహదారులు కొట్టుకుపోగా ఇళ్లు ధ్వంసమయ్యాయి. వర్షాల కారణంగా గత 24 గంటల్లో జరిగిన వివిధ ప్రమాదాల్లో 10 మందికి పైగా మృతి చెందారు. ఢిల్లీలో యమునా నది ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తుండగా యమునా నగర్, మయూర్ విహార్ సహా అనేక ప్రాంతాలు నీట మునిగాయి. మిగతా 2లో



# మళ్లీ భూకంపం..

## 1400 మందికి పైగా మృతి

వివరాలు 3లో

# ఉచిత విద్యుత్‌పై వైఎస్సార్ చెరగని ముద్ర

## ఆయన తీసుకొచ్చిన పథకాలు రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు

1300 కోట్ల రూపాయల మేర రైతుల బకాయిలను రద్దు చేశారు.. వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా ప్రాణహిత చేవెళ్ల, ఎస్ఎల్‌బీసీ పూర్తి చేస్తాం

వైఎస్ రాజశేఖర రెడ్డి మెమోరియల్ అవార్డు 2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'వ్యవసాయం దండగ కాదు పండుగ చేయాలన్న వైఎస్ ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని గోదావరి, కృష్ణా నదులపై తలపెట్టిన ప్రాజెక్టులను కచ్చితంగా పూర్తి చేసి తీరుతాం. కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు, పేలిపోతున్న మోటార్ల కాలంలో బాధల నుంచి రైతులను కాపాడాలని 200708 లో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు వైఎస్సార్ పునరుజ్జీవం కల్పిస్తే తర్వాత ప్రభుత్వంలో రీడిజైనింగ్ పేరుతో తుమ్మిడిహెట్టి నుంచి ఆ ప్రాజెక్టును తప్పించారు. రైతాంగానికి మేలు చేయాలని, చేవెళ్ల, వికారాబాద్, తాండూరు, కొంత కొడంగల్ ప్రాంతం చివరి ఆయకట్టు వరకు నీరివ్వాలన్న వైఎస్సార్ ఆశయానికి అనుగుణంగా తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల కడతాం. ఫ్లోరైడ్ మహమ్మారి నుంచి నల్గొండ ప్రజలను రక్షించాలని సంకల్పించిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. రైతునే రాజును చేయాలన్న ఆలోచనతో వైఎస్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మరుక్షణం రైతాంగానికి ఉచిత విద్యుత్ కు సంబంధించిన ఫైలుపై సంతకం చేయడమే కాకుండా రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేశారు. 1300 కోట్ల రూపాయల మేరకు రైతుల బకాయిలను రద్దు చేశారు. దేశంలో రైతులకు ఉచిత కరెంటు ఇవ్వాలంటే తప్పనిసరిగా వైఎస్సార్‌ను గుర్తు చేసుకోకతప్పని రీతిలో అందరి మదిలో వారు స్థానం పదిలం చేసుకున్నారు. వైఎస్సార్ ఆలోచనల కొనసాగింపుగా వారు ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీలను తమ ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలు పెంచాం. ఫీజు రీయింబర్స్ మెంట్ కొనసాగిస్తున్నాం. వైఎస్ ఆలోచన, వారి స్ఫూర్తితోనే దేశంలోనే మొట్ట మొదటిసారి రాష్ట్ర వ్యాప్తంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. రైతు సంక్షేమం కోసం అధికారంలోకి రాగానే 25 లక్షల మంది రైతులకు 20 వేల కోట్ల రూపాయల మేరకు రుణాలను మాఫీ చేసి విముక్తులను చేశాం. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అన్న రోజుల నుంచి వరి వేసుకోండి, బోనస్ ఇచ్చి మరీ కొనుగోలు చేస్తామని ప్రోత్సహించాం. ఈరోజు దేశంలోనే అత్యధికంగా 2.85 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించి మొదటి స్థానంలో నిలిచాం. కేంద్ర ప్రభుత్వం సరిగా సహకరించని కారణంగా రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు వచ్చాయి. పాలేకర్ సూచించినట్టు మార్గంలో రాష్ట్రంలో వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అవసరమైన ప్రణాళికలు రచిస్తాం. విద్యార్థి దశ నుంచి వైఎస్‌కు వెన్నంటి నిలిచిన మిత్రుడి కోసం కేవీపీ రామచంద్ర రావు తన శక్తినంతా ధారపోశారు. వైఎస్ ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న సందర్భంలో కూడా వారి వెంట నిటారుగా నిలబడ్డారు. వైఎస్ మరణించి 16 సంవత్సరాలు పూర్తయినా, వారిపై ఉన్న అభిమానంతో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం..' అని ముఖ్యమంత్రి అన్నారు.



# కవితపై వేటు

**హైదరాబాద్, మహా:** భారత రాష్ట్ర సమితి సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి. రవీందర్‌రావు పేరిట ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్‌కి నష్టం కలిగించేలా ఉన్నాయని, అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోందని లేఖలో పేర్కొన్నారు. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

**నేడు ఎమ్మెల్సీకి రాజీనామాపై ప్రకటన**

బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్న వేళ.. కల్వకుంట్ల కవిత తదుపరి నిర్ణయంపై ఆసక్తి నెలకొంది. ఆమె పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత కొంతకాలంగా గులాబీ పార్టీపై విరుచుకుపడుతూ.. సొంతంగా జాగృతి నేతలతో ఆందోళనలు, నిరసనలు, ప్రకటనలు చేస్తున్న కవిత.. పార్టీలో తాను ఇమడలేకపోతున్నానంటూ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. ఈ క్రమంలోనే విమర్శలను తీవ్రతరం చేసి.. తాను పార్టీని విడిచిపెట్టడం కాకుండా.. పార్టీయే తనపై వేటు వేసేలా చేసుకున్నారనే చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా పార్టీ నుంచి బయటికి వెళ్లాలన్న తన ప్రయత్నంలో ఆమె సక్సెస్ అయిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు కవిత మీడియా సమావేశం నిర్వహించనున్నారు. మండలి సభ్యత్వంపై కవిత నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది. ప్రస్తుతం కవిత నిజామాబాద్ స్థానికసంస్థల ఎమ్మెల్సీగా ఉన్నారు. ఇక ఇప్పటికే తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలుగా ఉన్న కల్వకుంట్ల కవిత .. సొంతంగా పార్టీ పెట్టే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని పేర్కొంటున్నారు. అదే జరిగితే తెలంగాణ గడ్డపై మరో కొత్త పార్టీ అవతరించనుందనే వాదనలు వినిపిస్తున్నాయి. కాగా సొంతంగా మీడియాను కూడా ఏర్పాటుచేసుకోనున్నట్లు తెలుస్తోంది.

**భగ్గుమన్న జాగృతి కార్యకర్తలు**

బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. పార్టీ నుంచి ఆమెను సస్పెండ్ చేస్తున్నట్టు అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే, ఆమె మద్దతుదారులు, జాగృతి కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. జూబ్లీహిల్స్‌లోని జాగృతి ప్రధాన కార్యాలయానికి భారీ సంఖ్యలో చేరుకున్న కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. 'జై కవితక్క.. జై జాగృతి' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇదే సమయంలో, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, సంతోష్ రావులకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో జాగృతి కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జాగృతి నేతలు మాట్లాడుతూ, కవితను పార్టీ నుంచి బహిష్కరించడం వల్ల ఆమెకు ఎలాంటి నష్టం జరగదని అన్నారు. తన తండ్రి కేసీఆర్‌పై సీబీఐ విచారణను ఆమె తట్టుకోలేకపోయారని తెలిపారు. చాలా రోజులుగా కవితను పార్టీకి దూరం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసమే కవిత పోరాడుతున్నారని, బడుగు బలహీన వర్గాలు ఆమె వెంటే ఉంటాయని స్పష్టం చేశారు. కవిత ఏ నిర్ణయం తీసుకున్నా తాము కట్టుబడి ఉంటామని తేల్చిచెప్పారు.

**కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటు : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి**

పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే కవితపై చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. 60 లక్షల పార్టీ కార్యకర్తల మనోభావాల మేరకు నిర్ణయమని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కన్నబిడ్డకంటే పార్టీ శ్రేయస్సే ముఖ్యమని కేసీఆర్ తెలియజేశారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఉచ్చులో పడి ఆ పార్టీ చెప్పినట్లు కవిత నడుచుకుంటున్నారని, ప్రాంతీయపార్టీల్లో కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటని ఆరోపించారు.

# కవితను కాంగ్రెస్ లో చేర్చుకోం

అది బీఆర్ఎస్ అంతర్గత వ్యవహారం.. కాళేశ్వరం అవినీతిలో కవితకు కూడా వాటా

అవినీతిపరులందరినీ దూరం పెడతాం.. వారి తగాదాలతో సంబంధం లేదు

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా:** ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. 'కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్‌వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదు. అవినీతిపరులందరినీ దూరం పెడతాం. కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదు' అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అవినీతిపరులందరినీ దూరం పెడతాం.. వారి తగాదాలతో సంబంధం లేదు.. కవిత వస్తానన్నా కాంగ్రెస్ లో ఎట్టిపరిస్థితుల్లోనూ చేర్చుకోబోమని స్పష్టం చేశారు.

**హరీశ్ మీద ఎందుకు కవిత కంప్లైంట్ చేయలే..**

కాళేశ్వరంపై కేసీఆర్ ఫ్యామిలీ కొత్త డ్రామాకి తెర తీసిందని అన్నారు. అవినీతి జరిగిందని కవిత వ్యాఖ్యలతో స్పష్టమైంది. హరీశ్ రావు మాత్రమే అవినీతి చేశారని కవిత అంటున్నారు. అప్పుడే హరీశ్ పై ఎందుకు చర్యలు తీసుకోలేదని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. కేసీఆర్ అనుమతి లేకుండా ఏమీ జరగదు. కాళేశ్వరంలో కర్త, కర్మ, క్రియ అన్నీ కేసీఆరే అని అన్నారు. అవినీతికి బాధ్యత కూడా కేసీఆర్‌దే అని అన్నారు. కాళేశ్వరం అవినీతి వాటాల్లో కవితకు తేడాలు ఉండొచ్చు అని కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌పై కోపంగా ఉన్న కవిత ఎందుకు ప్లేట్ మార్చారని ప్రశ్నించారు. తన బాణాలను హరీష్, సంతోష్ వైపు ఎందుకు మళ్లించారని అడిగారు. కాళేశ్వరం అవినీతిలో కవితకు కూడా వాటా ఉందన్నారు. కేసీఆర్ నిర్ణయాలతోనే కాళేశ్వరం కూలిందన్నారు.. కవిత కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందన్నారని గుర్తుచేశారు. ప్రజలు దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ ఫ్యామిలీ డ్రామాలాడుతోందన్నారు. సీబీఐ విచారణలో కేసీఆర్ కుటుంబ దోపిడి బయటపడుతుందన్నారు. ఏనాడైనా కేసీఆర్ కు హరీశ్ మీద ఎందుకు కవిత కంప్లైంట్ చేయలేదన్నారు. వాటాలల్లో తేడాలొచ్చినపుడే కవిత విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. మొన్నటి వరకు కేటీఆర్ పై విమర్శలు చేసిన కవిత ఇపుడు హరీశ్, సంతోష్‌లను ఎందుకు టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నించారు.. బీసీ కోటా బిల్లును బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటుందన్నాని ఫైర్ అయ్యారు మహేశ్ కుమార్. అసెంబ్లీలో మాట ఇచ్చిన తర్వాత బీజేపీ మాట మార్చిందన్నారు. బీసీ కోటా అమలు కాకుండా బీజేపీ అడ్డుపడుతుందని ఫైర్ అయ్యారు.

# హైడ్రా@1070

## అందుబాటులోకి టోల్ ఫ్రీ నంబర్

ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురైన, ప్రమాదాలు జరిగినా ఫిర్యాదు చెయ్యొచ్చు

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడి

(మొదటిపేజీ తరువాయి)

మరీ ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు.. చెట్లు పడిపోయినా, వరద ముంచెత్తినా, అగ్ని ప్రమాదాలు జరిగినా ఇలా ప్రమాదకరమైన పరిస్థితులున్నప్పుడు హైడ్రాకు సంబంధించిన సేవలన్నిటికోసం టోల్ ఫ్రీ నంబరు 1070 ద్వారా సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

**అందుబాటులో సెల్ నంబర్లు కూడా...**

ఓఆర్ఆర్ పరిధిలో ప్రభుత్వ, ప్రజా ఆస్తుల పరిరక్షణకు 8712406899 నంబరుకు సమాచారం ఇవ్వడంతో పాటు.. వాట్సాప్ ద్వారా ఫిర్యాదుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు పంపించవచ్చునని హైడ్రా కమిషనర్ పేర్కొన్నారు. దీనికి తోడు.. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, భారీ వర్షాలు పడి కాలనీలు, రహదారులు నీట మునిగినా, అగ్ని ప్రమాదం జరిగినా వెంటనే 8712406901, 9000113667 ఈ రెండు నంబర్లకు ఫోను చేయాలని హైడ్రా కోరింది. 1070 టోల్ ఫ్రీ నంబరుతో పాటు.. పైన పేర్కొన్న మూడు సెల్ నంబర్లను ప్రజలు వినియోగించుకోవాలని హైడ్రా కమిషనర్ సూచించారు.

# మునిసిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు?

## రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు


**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో పురపాలక సంఘాలలో పాలక వర్గాల గడువు ముగిసినప్పటికీ ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మార్చి 25 వ తేదీన నిర్మల్ మున్సిపాలిటీ పదవీ కాలం ముగిసినా ఇంత వరకు ఎన్నికలు నిర్వహించడంలేదని హైకోర్టును రాజేందర్ అనే వ్యక్తి ఆశ్రయించాడు. రాజేందర్ వేసిన పిటిషన్ విచారిస్తూ మున్సిపాలిటీ సభ్యులు లేక, నిధులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మునిసిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో పూర్తి సమాచారాన్ని కోర్టుకు తెలియజేయాలని, విచారణను హైకోర్టు వాయిదావేసింది.

# కేంద్రం చేతిలో కాళేశ్వరం

## సీబీఐకి కేసు అప్పగిస్తూ రాష్ట్ర సర్కారు లేఖ

### కేంద్రం అంగీకరిస్తూ నోటిఫికేషన్ ఇస్తేనే విచారణ

### సీబీఐ విచారణలో ట్విస్ట్ లు




(మొదటిపేజీ తరువాయి)

ఈ మేరకు కాళేశ్వరం అక్రమాల్లో పాలు పంచుకున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంట్రాక్టర్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సీబీఐకి లేఖ రాస్తూ జీవో విడుదల చేశారు. ఈ నేపథ్యంలోనే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు విషయంలో ఎదురవుతున్న సాంకేతిక, చట్టపరమైన అంశాలను మాజీ సీబీఐ జేడీ వీవీ లక్ష్మీ నారాయణ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఇందులో భాగస్వాములైనప్పుడు వారిపై దర్యాప్తు చేయడానికి సీబీఐకి నేరుగా అధికారం ఉండదని ఆయన స్పష్టం చేశారు. సీబీఐ విచారణకు కేవలం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే సరిపోదని.. కేంద్ర ప్రభుత్వం అనుమతి కూడా తప్పనిసరి అని తెలిపారు.

**కేంద్ర ప్రభుత్వం నోటీసిస్తేనే...**

రాష్ట్రంలో ఒక కేసును సీబీఐ దర్యాప్తు చేయాలంటే ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం సెక్షన్ 6 కింద ఒక నోటిఫికేషన్ జారీ చేసి, సీబీఐ దర్యాప్తుకు తన అనుమతిని ఇవ్వాలి. ఇది సాధారణంగా 'జనరల్ కన్సెంట్' లేదా 'స్పెసిఫిక్ కన్సెంట్' రూపంలో ఉంటుంది. రాష్ట్రం అనుమతి ఇచ్చిన తర్వాత, సీబీఐ దర్యాప్తును ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం సెక్షన్ 5 కింద మరో నోటిఫికేషన్ జారీ చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయితేనే సీబీఐ దర్యాప్తు అధికారం పొందుతుంది.' అని జేడీ వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసులో అవినీతి ఆరోపణలు ఎక్కువగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులపై ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తన అధికారంతో సీబీఐని విచారణకు కోరినప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడం కూడా కీలకం. ఎందుకంటే దర్యాప్తు అధికారం కేంద్రం చేతుల్లో ఉంటుంది. ఒకవేళ ఏ రాష్ట్రమైనా 'జనరల్ కన్సెంట్' వెనక్కి తీసుకుంటే ఆ రాష్ట్రంలో కొత్త కేసులపై సీబీఐ దర్యాప్తు చేయడానికి వీలు ఉండదు.

**కేంద్రం నిర్ణయంపై ఉత్కంఠ**

రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 6 కింద నోటిఫికేషన్ జారీ చేసి, కేంద్ర ప్రభుత్వం సెక్షన్ 5 కింద అంగీకరిస్తేనే సీబీఐ దర్యాప్తు సాధ్యమవుతుంది. కేవలం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంటే చట్టపరంగా సరిపోదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 6 కింద జీవో జారీ చేయగా.. కేంద్రం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఈ కేసులో సీబీఐ విచారణ కొనసాగే ఛాన్స్ ఉంటుంది. ఇక ఈ వ్యవహారంలో పీసీ ఘోష్ కమిషన్ ఆధారంగా కేసీఆర్, హరీష్ రావులపై చర్యలు తీసుకోవద్దంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం కేసులో చట్టపరమైన అంశాలు మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉంది.

# 120 దేశాల్లో మహేష్ - రాజమౌళి మూవీ రిలీజ్

## కెన్యా మంత్రితో రాజమౌళి భేటీ


(మొదటిపేజీ తరువాయి)

మర్యాదపూర్వకంగా కలిసింది. భేటీ అనంతరం ముఖ్యాంశాలను సోషల్ మీడియాలో మినిస్టర్ పోస్టు చేశారు. "రెండు దశాబ్దాలుగా రాజమౌళి సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. చాలా శక్తివంతమైన కథనాలను, విజువల్స్‌ను, లోతైన సాంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడంలో ఆయన ఎంతో ప్రసిద్ధి చెందారు. తూర్పు ఆఫ్రికా అంతటా పర్యటించిన అనంతరం రాజమౌళి టీమ్ 120 మంది కెన్యాను ఎంచుకుంది. మసాయి మరా మైదానాల నుంచి మొదలు సుందరమైన నైవాషా, ఐకానిక్ అంబోసెలి వంటి ప్రాంతాలు ఆసియాలోనే అతిపెద్ద చలనచిత్రంగా తెరకెక్కుతున్న మూవీలో భాగం కాబోతున్నాయి. 120 దేశాల్లో ఈ మూవీని విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల మందికిపైనే చేరువయ్యే అవకాశం ఉంది. కెన్యాలో షూటింగ్ చేయడం ఒకమైలురాయిగా నిలిచిపోతుంది. ప్రపంచ వేదికపై మా దేశ అందాలను, ఆతిథ్యాన్ని, సుందర దృశ్యాలను చూపెట్టడంలో ఈ సినిమా ఒక శక్తివంతంగా పనిచేయనుంది. ఎస్ఎస్ఎంబీ 29 చిత్రంతో కెన్యా తన చరిత్రను ప్రపంచంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉంది. ఈ విషయంలో తమ దేశం చాలా గర్వపడుతోంది" అని ముసాలియా ముదావాది పేర్కొన్నారు.

# మొన్న కాళేశ్వరం కూలింది.. నిన్న బీఆర్ఎస్ కూలింది

## కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలితే, బీఆర్ఎస్ మూడు ముక్కలైంది.. బీజేపీ ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్

**ఢిల్లీ:** మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామనినారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు. కాగ్ కూడా అవినీతి జరిగింది, లోపాలు ఉన్నాయని చెప్పిందని స్పష్టం చేశారు. ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్‌రావు, సంతోష్ అవినీతి అనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు. ఇద్దరూ తెలంగాణ ఆస్తులు కొల్లగొట్టారని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేక మంది యువత, ఉద్యోగులు, ప్రజలు తెలంగాణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని, కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతిపరులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను బలిపశువును చేసారని కవిత అంటున్నారు, అంటే హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి కేసీఆర్‌కు తెలుసా అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అవినీతిలో అధికారులు, కాంట్రాక్టులు ఎవరున్నా వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



# ఉత్తరాదిన దంచికొడుతున్న వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

మరిన్ని లోతట్టు ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉండగా అధికారులు అప్రమత్తమయ్యారు.

**ప్రమాదకర స్థాయిలో యమునా ప్రవాహం**

యమునా నది గరిష్ఠ స్థాయి నీటిమట్టం 205.33 అడుగులు కాగా, ఢిల్లీ పాత రైల్వే వంతెన వద్ద 205.8 అడుగుల ఎత్తులో ప్రవహిస్తోంది. గంట గంటకూ ప్రవాహం పెరుగుతోంది. వరద కారణంగా దిల్లీలోని యమునా నగర్, మయూర్ విహార్ సహా పలు ప్రాంతాలు నీట మునిగాయి. ఇళ్లలోని వస్తువులు వరద నీటిలో తేలియాడాయి. నడుము లోతు వరద నీటిలో ప్రజలు తమ దుస్తులు, మిగిలిన ఇతర వస్తువులను నెత్తిన పెట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. వరద ప్రభావం ఎక్కువ ఉన్న చోట పడవల్లో సురక్షిత ప్రాంతాలకు వెళ్లారు. మరిన్ని ప్రాంతాలకు ముప్పు పొంచి ఉండగా, సీఎం రేఖా గుప్తా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. యమునా నది నీటిమట్టంపై ఆరా తీసిన ఆమె, ముందు జాగ్రత చర్యల్లో భాగంగా ముప్పు ఉన్న ప్రాంతాల్లోని ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

# కేబినెట్‌లో మాజీ నక్సలైట్లు..

## యువతను నక్సలిజం వైపు మళ్లించేందుకు కుట్ర

హోంమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న సీఎం పోలీసులకు గౌరవం ఇవ్వారా?
నక్సలిజాన్ని అణచివేయడంలో ప్రాణాలు అర్పించిన పోలీసులను గుర్తు పెట్టుకోరా?
కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

అదే భావజాలం ఉన్నవారు విద్యా కమిషన్‌లో ఉన్నారు. ఇప్పుడు ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి కూడా అదే సిద్ధాంతానికి చెందిన వ్యక్తి. ఇది యాదృచ్ఛికం కాదు. తెలంగాణ యువతను తిరిగి నక్సలిజం వైపు మళ్లించేందుకు పన్నిన కుట్ర. కానీ నిశ్చింతంగా ఉండండి.. మేము నక్సలిజాన్ని అంతమొందిస్తాం. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాని మోదీ నాయకత్వంలో 2026 నాటికి అతి తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం.

**రాష్ట్రం నక్సలైట్లకు అడ్డాగా మారకుండా..**

తెలంగాణ ఎప్పటికీ నక్సలైట్లకు అడ్డాగా మారకుండా కాపాడాలి. హింసాత్మక అతి తీవ్రవాదం కంటే రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అత్యంత ఉన్నతమైనవి. ఈ విషయంపై ఎలాంటి వాదన అవసరం లేదు. మన దేశ అంతర్గత భద్రతకు సీఆర్పీఎఫ్ వెన్నెముక. తీవ్రవాదమైనా, ఉగ్రవాదమైనా, విపత్తునైనా ఎదుర్కొనేందుకు మన జవాన్లు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వారికి ఎప్పటికప్పుడు ఆధునాతన శిక్షణ, జ్ఞానం, సదుపాయాలు, సంసిద్ధత అత్యంత ముఖ్యమైనవి. ఈరోజు దేశ ప్రజలు ప్రశాంతంగా నిద్రపోతున్నారంటే అందులో సీఆర్పీఎఫ్ పాత్ర మరువలేనిది. భారతదేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా, సీఆర్పీఎఫ్ లేకుండా జరగడం ఒకరకంగా అసాధ్యమనే చెప్పవచ్చు. సీఆర్పీఎఫ్ నిష్పాక్షికత, జాతీయత, సేవ, నిబద్ధతలకు ప్రతీక సీఆర్పీఎఫ్. అందుకే ఏ రాష్ట్రానికైనా కేంద్ర బలగాల అవసరమైనా తొలుత కోరేది సీఆర్పీఎఫ్ బలగాలను మాత్రమే అంటూ' బండి సంజయ్ ట్వీట్ చేశారు.

# మహోన్నత ఆశయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

## సిమెంటు, స్టీలు పరిశ్రమలు భాగస్వాములు కావాలి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, మహా :** రాష్ట్ర ప్రభుత్వం మహోన్నత ఆశయంతో మానవీయకోణంలో, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల భారీ సంక్షేమ పథకం విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని సిమెంటు, స్టీలు పరిశ్రమలు భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. మంగళవారం సచివాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి సిమెంటు, స్టీలు పరిశ్రమల యజమానులు, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించి ఇప్పటికే రాష్ట్రంలో వేగంగా ఇళ్ల నిర్మాణం చేస్తుందని తెలిపారు. స్టీలు సిమెంటు పరిశ్రమలను ఈ రాష్ట్రంలో ఎంతగానో ప్రోత్సహించామన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి ఇందిర ఇళ్ల నిర్మాణానికి స్టీలు, సిమెంటు ధరలు తగ్గించి, భారీ బవంతుల నిర్మాణానికి ఏ విధమైన నాణ్యతతో సిమెంటు, స్టీలు సరఫరా చేస్తారో అందుకు ఏమాత్రం నాణ్యతలో రాజీ పడకుండా ఇందిరమ్మ ఇళ్లకు సిమెంటు, స్టీలు అందించాలన్నారు. పేద కుటుంబాలకు సంబంధించిన సంక్షేమ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత అంటే 10 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో అమలు అవుతుంది, రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములై చేయూతనివ్వాలని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. పెద్ద , చిన్న అనే అంతరం లేకుండా కంపెనీలన్నీ ఒకే ధరకు సిమెంటు, స్టీలు సరఫరా చేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రభుత్వ పథకాలకు సిమెంటు కంపెనీలు అందిస్తున్న ధరను



సమావేశంలో మంత్రులు సమీక్షించారు. 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల సిమెంటు, 27.75 లక్షల మెట్రిక్ టన్నుల స్టీలు అవసరం అవుతుందని అధికారులు పరిశ్రమల యజమానులు, నిర్వాహకులకు వివరించారు. ప్రభుత్వం మానవీయ కోణంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రోత్సహం అందించే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నామని సిమెంటు, స్టీలు కంపెనీల యజమానులు, ప్రతినిధులు తెలిపారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వీలైనంత త్వరగా స్టీలు, సిమెంటు పరిశ్రమల యాజమాన్యాలు, ప్రతినిధులు సమావేశమై ధరలు ఫైనల్ చేస్తామని కంపెనీల ప్రతినిధులు తెలిపారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి పాల్గొన్నారు.

## మళ్లీ భూకంపం.. 1400 మందికి పైగా మృతి

**మహా :** ఆఫ్ఘానిస్థాన్‌లో మళ్లీ భూకంపం సంభవించింది. దీంతో 1400 మందికి పైగా మరణించినట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. మంగళవారం సంభవించిన ఈ భూకంప తీవ్రత 5.2 గా నమోదు అయిందని పేర్కొంది. భూకంప కేంద్రాన్ని సైతం గుర్తించినట్లు తెలిపింది. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి ఈశాన్య ప్రాంతంలో 34 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంపం సంభవించిందని వివరించింది. పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంలోని మారుమూల పర్వత ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి 6.0 తీవ్రతతో భూకంప సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 800 మందికి పైగా మరణించారు. ఈ భూకంపం ఘటన చోటు చేసుకున్న కేవలం రెండు రోజులకే మళ్లీ తాజాగా భూకంపం సంభవించింది. అయితే మంగళవారం సంభవించిన భూకంపం అనంతరం వరుసగా ఐదు ప్రకంపనలు సంభవించాయి. దీంతో మరణాల సంఖ్య భారీగా పెరిగింది. అలాగే వేలాది మంది గాయపడ్డారు. ఆస్తి నష్టం సైతం భారీగా ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# కొత్త డీజీపీ ఎవరు?

**ఈ నెలాఖరుకు జితేందర్ పదవీ విరమణ**

- రాబోయే డీజీపీ ఎవరనే అంశంపై అప్పుడే పోలీసు శాఖలో మొదలైన చర్చ
- రేసులో ముందున్న శివధర్ రెడ్డి
- హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్, ఏసీబీ డీజీగా సీవీ ఆనంద్, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా సజ్జనార్‌లకు అవకాశం




**హైదరాబాద్, మహా :** తెలంగాణ డీజీపీ జితేందర్ ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయనుండటంతో రాష్ట్ర పోలీసు శాఖలో భారీ ప్రక్షాళనకు రంగం సిద్ధమైంది. కొత్త పోలీస్ బాస్ నియామకంతో పాటు పలు కీలక విభాగాల్లో ఉన్నతాధికారుల బదిలీలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు ప్రారంభించినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త డీజీపీగా ఎవరు నియమితులయ్యే అవకాశం ఉంది. ఏ శాఖకు ఎవరు రాబోతున్నారు, పోస్టింగ్‌లలో ఎవరికి ప్రాధావ్యత దక్కనుందన్న అంశంపై అప్పుడే పోలీసు శాఖలో చర్చ జోరందుకుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం రాష్ట్ర నూతన డీజీపీగా ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శివధర్ రెడ్డి నియామకం దాదాపు ఖరారైనట్టు తెలుస్తోంది. ఆయనకు డీజీపీగా పదోన్నతి లభిస్తే ఖాళీ అయ్యే ఇంటెలిజెన్స్ చీఫ్ పదవిలో ఆర్టీసీ ఎండీగా పని చేస్తున్న సజ్జన్నార్ కు చోటు దక్కనుందని అంటున్నారు. అదే విధంగా ప్రస్తుతం హైదరాబాద్ సీపీగా పని చేస్తున్న సీవీ ఆనంద్ ను తిరిగి ఏసీబీకి పంపిస్తారని, హైదరాబాద్ సీపీగా మహేష్ ఎం భగవత్ ను నియమిస్తారన్న ప్రచారం కూడా సాగుతోంది. వీరితో పాటు రాష్ట్రంలోని వేర్వేరు కమిషనరేట్లలో పని చేస్తున్న సీనియర్ ఐపీఎస్ లకు కూడా స్థాన చలనం తప్పదని అంటున్నారు.

# ఆందోళన వద్దు.. యూరియా వచ్చేస్తుంది!

- రాష్ట్రానికి 9 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది
- ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి
- వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం



**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో యూరియా కొరతపై అక్కడక్కడ అన్నదాతల ఆందోళనలు కొనసాగుతున్నాయి. తెల్లవారింది మొదలు వ్యవసాయ పనులకు వెళ్లాల్సిన రైతులు పీఏసీఎస్‌ల ఎదుట క్యూ లైన్లలో పడిగాపులు కాస్తున్నారు. మరోవైపు యూరియా కొరతపై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఇటీవల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిన విషయం విధితమే. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు యూరియాపై కీలక ప్రకటన చేశారు. సోమవారం రాత్రి ఒక్కరోజే రాష్ట్రానికి 9 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని తెలిపారు. అదేవిధంగా మంళవారం మరో 5 వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని స్పష్టం చేశారు. మొత్తంగా మరో వారం రోజుల్లో తెలంగాణకు కేంద్ర నుంచి 27 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కానుందని తెలిపారు. అయితే, రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఇక జోరు వర్షాలకు ఆయా జిల్లాల్లో పంట నష్టంపై మరో 5 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు.

# కాళేశ్వరం రక్షణ కోసం పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



**పటాన్ చేరు మహా :** కాళేశ్వరం ప్రాజెక్టును ఎండకట్టడాన్ని కుట్ర తో సి.బి.ఐకి అప్పగించడాన్ని ఖండిస్తూ, కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా భారత రాష్ట్ర సమితి పిలుపుమేరకు పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు పటాన్‌చెరు అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని అని దాన్ని సి.బి.ఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును మూసివేయడానికి కాంగ్రెస్,బీజేపీలు కలిసి చేస్తున్న కుట్రలో భాగమని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ నదీ జలాలను ఇతర రాష్ట్రాలకు తరలించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, సి.జి.ఆర్. ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్దన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, అమీన్పూర్,తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్లు ,బి.ఆర్.ఎస్.వి నాయకులు,మహిళా నాయకరాలు తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% అసెంబ్లీలో ఆమోదంపై సంబరాలు



**ఎల్బీనగర్,మహా:** అసెంబ్లీలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు 50 శాతంను ఎత్తివేస్తూ బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లకి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలపడంతో బీసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర పెటిక (పురగిరి ) క్షత్రియ కుల సంఘం ఆధ్వర్యంలో... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వనస్థలిపురంలో పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చుతూ స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు...ఈ సందర్భంగా పెటిక కుల కార్పొరేషన్ సాధకులు ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ... బీసీ వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికలలో, 42 శాతం రిజర్వేషన్ కల్పించే మహోన్నత లక్ష్యంతో, కెసిఆర్ తెచ్చిన 2018 పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 285 రద్దు పరుస్తూ, నేడు తెలంగాణ శాసనసభలో చట్టసవరణ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బీసీ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.42% రిజర్వేషన్ అమలు చేయాలని, అనుగుణంగా రిజర్వేషన్లపై 50% పరిమితిని, నిన్నటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బలహీన వర్గాల అభ్యున్నతిపై ఉన్న చిత్తశుద్ధినీ నిరూపిస్తుందని అన్నారు.జనాభా దామాషా పద్ధతిని రిజర్వేషన్ అమలు చేస్తూ, బీసీలకు రాజ్యాధికారం అందించాలని రాహుల్ గాంధీ ఆలోచనను తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ బీసీ వర్గాలు సర్వదా రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోట మల్లికార్జున రావు, ఎల్బీనగర్ అధ్యక్షులు సుందరీ వీర భాస్కర్, ఎగ్గడి శ్రీనివాస్, బాల్దూరి రవి, మైలార్శెట్టి భాస్కర్, బొరిశెట్టి లక్ష్మీనారాయణ, ప్రసిద్ధ్ హాస్పిటల్ అధినేత జూకూరీ రాజు, పెరిక కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అన్నదానం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు


## గత 27 ఏండ్లుగా ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి సేవలు



**ఎల్బీనగర్,మహా:** ఎల్బీనగర్‌లోని సిరినగర్ కాలనీలో ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో నవరాత్రులు నిర్విఘ్నంగా జరుగుతున్నాయి. ఆదివారం అన్నదానం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, ఎల్బీ నగర్ సీఐ వినోద్, డీఐ నాగార్జున రెడ్డి, ఎస్ఐలు మల్లయ్య, ప్రసాద్, ఇతర పోలీస్ సిబ్బంది,బీజేపీ నాయకులు చిన్నం నరేశ్ తదితరులు హాజరయ్యారు. గత 27 ఏండ్లుగా ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి సేవలను అభినందించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సీఐ వినోద్, స్వయంగా భక్తులకు వడ్డించారు. ఆజాద్ యూత్ సభ్యులు శ్రీకాంత్, మల్లికార్జున్, ప్రవీణ్, వినోద్, ప్రశాంత్, తీగల సురేష్, రిషి, రాఘవేంద్ర, కిరణ్, సాయి, సాయి భగవాన్, బిట్టు, ఈశ్వర్ తదితరుల భక్తిని సీఐ ప్రశంసించారు. ఈ అన్నదానం కార్యక్రమానికి దాదాపు 1200 మంది భక్తులు వచ్చారని నిర్వాహకులు తెలిపారు.

మీరు జర్నలిస్ట్ అవ్వాలనుకుంటున్నారా?
జర్నలిజంలో రాణించి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను అరికట్టాలనుకుంటున్నారా? అయితే మీకిదే సువర్ణావకాశం
ANN SCHOOL OF JOURNALISM ANN TELUGU ESTD.2025
ANN SCHOOL OF JOURNALISMలో
జాయిన్ అయ్యి నిజమైన జర్నలిస్టులుగా గుర్తింపు తెచ్చుకోండి.
గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులకు
ఇదే మా ఆహ్వానం
అడ్మిషన్లు ప్రారంభమైనవి
అప్లికేషన్‌కు ఆఖరుతేదీ - సెప్టెంబర్ 4
తరగతులు ప్రారంభం : సెప్టెంబర్ 2వ వారం
పరిమితమైన సీట్లు, సీనియర్ పాత్రికేయులతో విద్యాబోధన
మీరున్న చోటు నుండే ఆన్‌లైన్‌లో జర్నలిజం క్లాసులు
8 వారాలు, 16 ఆన్‌లైన్ క్లాసులు
కోర్సు పూర్తైన విద్యార్థులకు జర్నలిజం సర్టిఫికెట్ ఇవ్వబడును
మెరిట్ స్టూడెంట్స్ కు ఇంటర్న్ షిప్ అవకాశం.. రికమండేషన్ లెటర్
HURRY UP! LIMITED TIME త్వరపడండి...
FOR ADMISSIONS CONTACT: +91 74369 39999
SCAN ME
APPLY ON OUR OFFICIAL WEBSITE: WWW.ANNSCHOOLOFJOURNALISM.COM
2 DAYS TO GO
ఆఖరుతేదీ - సెప్టెంబర్ 4
తరగతులు ప్రారంభం : సెప్టెంబర్ 2వ వారం

ఉద్యోగావకాశం
పత్రికా రంగంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న
మహా పత్రికకు
(RNI NO : APTEL/2003/09316)
ఏపీ, తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
WWW.EPAPER.MAHAADAILY.COM
ఆసక్తి గల వారు సంప్రదించండి
MAHAAPATRIKA@GMAIL.COM,
95501 59679, 90001 41919


Exclusive
Designer Diamond
Jewellery
manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
GIA
IGI
* THE GOLDEN BONDINGS FOR AGES *
BIS HALLMARK JEWELLER
General Bazar 9912010888
Punjagutta 7893800555
Kukatpally 8897387888
Dilsukhnagar 6309111699
Chandanagar 8712690020
Suchitra Circle 8712690030
www.manepally.com * online@manepally.com * follow us on / manepallyjewellers

## డ్రైన్‌లలో ఎక్కడి చెత్త అక్కడే

### చెత్త తొలగింపుకు చర్యలు చేపట్టండి.. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**వరంగల్ మహా;** నగరంలోని డ్రైన్ లలో ఎక్కడ చెత్త అక్కడే నిలిచి ఉన్నదని చెత్త తొలగింపు ప్రక్రియను ఎప్పటికప్పుడు తీసివేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం బల్దియా పరిధి లోని 41,42 డివిజన్ లలో క్షేత్ర స్థాయి శానిటేషన్ తనిఖీల తో పాటు 7వ డివిజన్ లో డ్రైన్ లు నాలాల స్థితి గతులను పరిశీలించి అధికారులను అడిగి తెలుసు కొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నాగమయ్య గుడి ప్రాంతంలో పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు సానిటేషన్ తనిఖీలు రెగ్యులర్ గా చేపట్టాలని సమాచారం ఇవ్వకుండా గైర్హాజరైన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ పోశాల పద్మ, సిఎంహెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ రవి కుమార్, డి ఈ రాగి శ్రీకాంత్, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

### కాళేశ్వరంపై సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటు

### ఘోష్ నివేదికను పక్కనపెట్టి సిబిఐ కి అప్పగించడంలో ఆంతర్యం ఏమిటి?

### కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మండిపాటు

### షాద్ నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన



**షాద్ నగర్, మహా:** తెలంగాణ బీడు భూములకు సాగునీళ్ళు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ కేసు వేయడాన్ని నిరసిస్తూ మంగళవారం షాద్ నగర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసనలు తెలిపిన అనంతరం మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఘోష్ కమిటీ నివేదికను పక్కనపెట్టి, కేవలం కేసీఆర్ ను బదునాం చేయాలనే ఉద్దేశంతో, దిక్కుమాలిన, కుట్రపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రంగాలలో వెనుకబడిపోయిన తెలంగాణ ప్రాంతం కేసీఆర్ పాలనలోనే ప్రగతి వైపు నడిచిందని చెప్పారు. పల్లె ప్రజలకు తాగునీలు ఇవ్వడం తప్పా? బీడు భూములకు సాగునీలనివ్వడం నేరమా? రైతులకు రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను అందించడం మోసమా ? అని ప్రశ్నించారు. దేశంలోని ఎక్కడలేని విధంగా రైతు సంక్షేమం కోసం, రైతు బాగు కోసం నిరంతరం శ్రమించి కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల వంటి సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన గొప్ప నేత, తెలంగాణ అపర భగీరథుడు కెసిఆర్ అనే విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీని కాదని, రాజకీయ సిబిఐకి అప్పగించడం దేనికి నిదర్శనమో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి చేయించిన కమిటీ పైనే వాళ్లకు నమ్మకం లేదని, నివేదికలో ఎలాంటి అక్రమాలు జరగలేదని విషయం తేలిపోవడంతో ఏం చేయాలో తోచక సిబిఐ కి అప్పగించారని, ఈ తరహా చర్యలు తెలంగాణ రైతంగాన్ని అవమానపరచడమేనని అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలకు కనీస అవగాహన లేదని, బ్యారేజీలు, కాలువలు, ఆయకట్టు, రిజర్వాయర్లు, తూములు, ఎత్తిపోత, టీఎంసీలు, క్యూసెక్కులు, వరద జలాలు, నిఖర జలాలు, మిగులు జలాలు, నదులపై తెలంగాణ హక్కు వంటి అంశాల పైన కాంగ్రెస్ నేతలకు కనీస జ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కుట్రపూరిత రాజకీయ తత్వంలను తెలంగాణ ప్రజలు గ్రహిస్తున్నారని, సరైన సమయంలో సరైన సమాధానం చెబుతారని హెచ్చరించారు. నెల రోజుల నుంచి తెలంగాణ రైతులు ఎరువుల కోసం హరిగోస పడుతున్న కనీస చర్యలు తీసుకోవడంలో శ్రద్ధ చూపని రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఆలోచన చేస్తారా? అనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ సహకార యూనియన్ చైర్మన్ రాజవరప్రసాద్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, రాజ్యలక్ష్మి, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వైయస్సార్ అడుగుజాడలో నడుద్దాం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్, మహా:** వైయస్సార్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం షాద్ నగర్ కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో వైయస్ విగ్రహానికి ఎమ్మెల్యే శంకర్ ఇబ్రహీం తదితర పార్టీ శ్రేణులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడలో నడుచుకోవాలని అన్నారు. రాజశేఖర్ రెడ్డి లాంటి మహోన్నతమైన వ్యక్తి మరొకరు పుట్టారని ప్రస్తుతం ఆయన అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తూ రాష్ట్రాన్ని సర్వతో ముఖాభివృద్ధితో పాలిస్తున్నారని అన్నారు. ఆయన ఆశయాలు అడుగుజాడల్లో అందరం నడుస్తున్నామని ప్రతి కార్యకర్త కూడా నడవాలని పిలుపునిచ్చారు. చరిత్ర మరువని నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మహమ్మద్ ఇబ్రహీం మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ బాబర్ విశ్వం గంగు శీను చిన్నయ్య తిరుపతిరెడ్డి సర్వర్ భాష ఇసాక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి మండపం నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి

### కమిషనర్ సుమన్ రావు



**రాజేంద్రనగర్ మహా ;** గణేష్ ఉత్సవ కమిటీ శంషాబాద్ ఆధ్వర్యంలో, మంగళవారం వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశానికి వివిధ పార్టీల నాయకులు, మున్సిపాలిటీ పరిధిలోని పలు మండపాల నిర్వాహకులు, ఆర్జిఐ సీఐ బాలరాజు, మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు వేద పండితుల తో సంప్రదింపులు జరిపారు. 7 తేదీ ఆదివారం చంద్రగ్రహనము ఉన్నందున గణేష్ నిమజ్జనం చేయడం మంచిది కాదని పండితులు తెలపాడంతో, 6 తేదీ శనివారం శోభాయాత్రగా బయలుదేరి నిమజ్జనం చేయాలని నిర్ణయించారు. శాస్త్రాన్ని సాంప్రదాయాన్ని నమ్మి ప్రతి మండపంనిర్వాకులు తూచా తప్పకుండా పాటించాలన్నారు. గణేష్ శోభాయాత్రలో పోలీసులకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు కోరారు.

## లంబోదరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్,తోకల శ్రీనివాస్ రెడ్డి




**రాజేంద్రనగర్ మహా ;** మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధి ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీ, హౌసింగ్ బోర్డు ప్రాంతాల్లో గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరునికి రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నిమజ్జనంలో గణనాథులను తరలిస్తున్న మండప నిర్వాహకులకు తగిన జాగ్రత్తలు, పాటించాలన్నారు. శోభాయాత్రలో మండపం నిర్వాహకులు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండపం నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు బొక్క బాల్రెడ్డి, గోదా పాండు యాదవ్, అడికే జనార్ధన్, మురళీధర్ రెడ్డి, గణేష్, రమేష్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సిబిఐ విచారణను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆందోళనలు



**రాజేంద్రనగర్, మహా ;** నార్సింగ్ మున్సిపాలిటీ పరిధి, మణికొండ మున్సిపాలిటీ పరిధి, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కూడలిలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, నార్సింగ్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, శంషాబాద్ అధ్యక్షులు మోహన్ రావు నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ చేపట్టాలన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మంగళవారం ఆందోళనలు నిర్వహించారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ తెలంగాణ గాంధీ గా పేరుందిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను సిబిఐ విచారణతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్షసాధింపు చర్యలు చేపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలు కుతంత్రాలకు 14 సంవత్సరాలుగా నిరంతర పోరాటంతో స్వరాష్ట్రాన్ని సాధించాము, తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు ప్రగతి పథంలో ముందుకు నడిపించాము. గత 2 సంవత్సరాలుగా పాలన కొనసాగించిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయి.. కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## గాంధీ భవన్ లో మహానేతకు ఘననివాళులు



**రంగారెడ్డి జిల్లా మహా:** కార్పోరేట్ విద్యను, వైద్యాన్ని పేద ప్రజలకు ఉచితంగా అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు, హైదరాబాదును అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దిన దార్శనికుడు, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నలిచిపోయిన మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి డా వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా, మంగళవారం గాంధీ భవన్ లో వారి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించిన, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.


## పేదల మదిలో చిరస్మరణీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి



**ఆమనగల్లు, మహా :** పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి వారి మదిలో చిరస్మరణీయమైన ముద్ర వేసుకున్న మరపురాని మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కొనియాడారు.మంగళవారం ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో వైయస్ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నేతలు నివాళులర్పించారు. సంక్షేమ పథకాల సృష్టి కర్త అయిన వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతినిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తూ వారికి గూడు, పింఛన్లు, ఆకలి తీర్చేందుకు, పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు నేటికీ అమలవుతున్నాయని పేర్కొన్నారు. పేదల గుండెచప్పుడైనా ఆయన సేవలు మరువలేనివన్నారు.. కార్యక్రమంలో ఆయా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగరవిష్ణువర్ధన్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** ప్రజా సంక్షేమం కోసం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు మరువలేనివని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా, మంచాల మండలం, ఆరుట్ల గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బాటలు వేసిన ఆయన, పేదల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. తన పాలనాదక్షతతో రాష్ట్రానికి దిశానిర్దేశం చేశారన్నారు. అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏఎంసీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్, మార సురేష్, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, తలారీ కృష్ణ, ఎండి అశ్రఫ్, ఉడుతల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దూరవిద్య ద్వారా ఉజ్వల భవిష్యత్తు

### డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ధర్మానాయక్



**రంగారెడ్డి జిల్లా మహా:** దూర విద్య ద్వారా ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని, కాబట్టి ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ధర్మ నాయక్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం స్టడీ సెంటర్ ను సందర్శించిన అనంతరం జరిగిన కౌన్సిలర్ల సమావేశంలో మాట్లాడుతూ... అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ద్వారా రెగ్యులర్ విశ్వవిద్యాలయాలతో సమానంగా దాదాపు అన్ని కోర్సులను అందుబాటులోకి తెచ్చామని బిఏ, బీకాం, బీఎస్సీ, జర్నలిజం, లైబ్రరీ సైన్స్, ఎం.ఏ, ఎమ్మెస్సీ, ఎంబీఏ లాంటి కోర్సులను అందిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుండి డిగ్రీలో బీబీఏ కోర్స్ ని ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నామని, ప్రొఫెసర్ ధర్మ నాయక్ తెలియజేశారు. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వారి ఆసక్తి గల కోర్సులను పూర్తి చేయవచ్చని సూచించారు. మిగతా యూనివర్సిటీలతో పోల్చుకుంటే అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఫీజులు చాలా తక్కువగా ఉంటాయని గుర్తు చేస్తారు. రెగ్యులర్ గా డిగ్రీలు చేయలేనివారు, ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, గృహిణులు, వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దూరవిద్య డిగ్రీకి మరియు సాధారణ డిగ్రీకి సమానమైన విలువ ఉంటుందని గుర్తు చేశారు. సార్వత్రిక విశ్వవిద్యాలయం ద్వారా విద్య అభ్యసించిన వారు ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా మరియు వివిధ ప్రభుత్వ ప్రవేట్ సంస్థల్లో ఉన్నత స్థానంలో ఉన్నారని గుర్తు చేశారు. అదేవిధంగా ఆదివాసీలకు, ట్రాన్స్ జెండర్ లకు, వికలాంగులకు ఫీజు లేకుండా ఉచిత విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక గారు మాట్లాడుతూ... అంబేద్కర్ విశ్వవిద్యాలయం ద్వారా తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని కాబట్టి అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ శంకర్ నాయక్ ను సంప్రదించాలని సూచించారు. (ఫోన్ నెంబర్9441512166).

## కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: సత్తు వెంకట రమణారెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉన్న సైన్యం అని రమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ శాఖ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా సహించమని కేసీఆర్ గతంలోనే చెప్పారని గుర్తు చేశారు. కన్న కూతురు కంటే, కష్టంలో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని అన్నారు. పార్టీ కంటే ఎవరు పెద్ద వారు కాదనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైంది. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు, ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్, బిజెపిలు కేసిఆర్ పై చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ లో కుంభకోణం చేశాడని వస్తున్న ఆరోపణలు తేటతెల్లమయితాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## మిత్రుడికి ఆర్థిక సహాయం



**ఆమనగల్లు, మహా :** అనారోగ్యంతో బాధపడుతున్న చిన్ననాటి మిత్రునికి తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందజేశారు. ఆమనగల్లు మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 199798 బ్యాచ్కు చెందిన మిత్రబృందం మిత్రుడు రజినీకాంత్ కు ఆరోగ్యము బాగా లేకపోవడంతో రూ.32 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో దశరథం,ప్రవీణ్, బాబా, రాజు,నరసింహ,రఘు, దేవీలాల్, విష్ణు,అల్లం శీను ఉన్నారు.



## మిలాద్ ఉన్ నబీకి ముస్తాబైన మసీదులు

### విద్యుత్ దీపాల అలంకరణలో మసీదు

**ఆమనగల్లు, మహా :** ఈ నెల 5న మహమ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్ ఉన్ నబీని పురస్కరించు కొని మసీదులు ముస్తాబైనాయి. ఆమనగల్లులో ముస్లిం సోదరులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. మసీదులను విద్యుద్దీపాలతో అలంకరించారు. మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా గురువారం రాత్రి జాగరణ, శుక్రవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే కాళేశ్వరం కథ

### జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని పట్లోళ్ల కృష్ణారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ళ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న, జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై, బీజాపూర్ హైవే పై, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను, ప్రజలు తిప్పికొట్టాలని రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పట్లోళ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక అంతా తప్పుల తడకగా ఉన్నదని విమర్శించారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టుల నీటిని ఆంధ్రప్రదేశ్ కు తరలించడానికి చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి, కేంద్రంలోని నరేంద్రమోదీ దగా చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి అప్పగించే కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ ను బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. రోజుకో మాటతో కమిషన్ల పేరిట రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు గర్వకారణమని, గోదావరి జలాలను ఎత్తిపోసి లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన చరిత్ర కెసిఆర్ దని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ పై ఎన్ని కుట్రలు చేసిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా దాదాపు గంట సేపు వాహనాలు ఎక్కడికి అక్కడి నిలిచి పోవడంతో భారీగా ట్రాఫిక్ జాం అయింది. ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని పట్లోళ్ల కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు...



## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలన

**ఆమనగల్లు, మహా:** గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని షాద్నగర్ అడిషనల్ డిసిపి పూర్ణ చందర్ అన్నారు. పట్టణంల్లోని వినాయక నిమజ్జన ప్రాంతాన్ని మంగళవారం షాద్నగర్ ఎసిపి ఎస్ లక్ష్మి నారాయణ తో కలిసి పరిశీలించారు.వినాయక నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని స్థానిక సిఐ జానకి రాంరెడ్డి, ఎస్ఐ వెంకటేష్ సూచించారు..

# ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**రౌడీ షీటర్ల పై ప్రత్యేకత నిఘా ఉంచాలి**

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**వరంగల్ మహా;** ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీస్ అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వర్ధన్నపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీల కై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను పరిశీలించడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖ పరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీ పేర్కొన్నారు. చివరగా పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, వర్ధన్నపేట సిఐ శ్రీనివాస్ రావు, ఎస్ ఐలు సాయి బాబు, రాజు, పాల్గొన్నారు.

# జిల్లాలో దెబ్బతిన్న పంటల ప్రతిపాదనలు ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, మహా :** ప్రకృతి విపత్తుల కారణంగా దెబ్బతిన్న పనులకు, పంటలకు ప్రతిపాదనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం ప్రతిపాదనలు తయారు చేయు అంశంపై రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్, వైద్య, విద్యా, ఆర్ అండ్ బి, మహిళా సంక్షేమ, తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ప్రకృతి విపత్తుల నిర్వహణలో భాగంగా దెబ్బతిన్న పనులు మరమ్మతులు, పరిహారాన్ని అందుచేయుటకు ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు. పారదర్శకంగా, వేగవంతంగా సహాయం చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిధుల వినియోగంపై సమయానుకూలంగా నివేదికలు సమర్పించాల్సిందిగా సూచించారు. అదేవిధంగా విపత్తు సమయంలో తక్షణ సహాయ చర్యలు, పునరావాస కార్యక్రమాలపై ప్రణాళికాబద్ధంగా పని చేయాలని తెలిపారు.

**నానో యూరియా పై**
**విస్తృత ప్రచారం చేయాలి: కలెక్టర్**

పంటలకు నానో యూరియా వాడకంపై రైతులు అవగాహన కలిగి వుండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయంలోని తన ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, ఫెర్టిలైజర్ షాపుల యజమానులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు.జిల్లాలో రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించాలని గ్రామ స్థాయి నుండి ఫెర్టిలైజర్ షాపుల యజమానులు రైతులకు నానో యూరియా వాడకం పై అవగాహన కల్పించాలని తెలిపారు. నానో యూరియా వాడకం వల్ల రైతులకు దిగుబడితో పాటు లాభం చేకూరుతుందని తెలిపారు. జిల్లాలో యూరియా సరఫరా జరుగుతుందని, ఇక ముందు రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.వ్యవసాయ శాఖ అధికారులు సైతం రైతులకు సైంటిస్టులతో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబు రావు, వ్యవసాయశాఖ అధికారులు, ఫెర్టిలైజర్ షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా యూరియా అందించడంలో

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**తెలంగాణ ప్రజాఫ్రంట్**
**జిల్లా ప్రధాన కార్యదర్శి దూపసి పార్వతి**



**భూపాలపల్లి, మహా :** రైతులు యూరియాకోసం గంటల తరబడి లైన్లో నిలబడిన పూర్తి స్థాయిలో రైతులకు అవసరం మేరకు యూరియా దొరకడం లేదని తెలంగాణ ప్రజా ఫ్రంట్ టిపీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి ఆరోపించారు. మలహర్ మండలంలో తాడిచేర్ల సొసైటీ కి ఒక లారీ లోడ్ రావడానికి వారం పట్టిందని, వచ్చిన లారీ యూరియా రైతులకు ఏమాత్రం సరిపోలేదు.. ఒకటి రెండు బస్తాలతో సరిపెట్టుకున్న దొరకని రైతులు నిరాశతో వెనుతిరిగి పోతున్నారు. మళ్లీ లారీ వస్తదని చిట్టీలు ఇచ్చిన ఈ లారీ రావడానికి వారం పడతదో పది రోజులు పడుతదో అని రైతుల నిరాశ చెందుతున్నారు. రైతులకు సరిపడా యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పూర్తి స్థాయిలో యూరియా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాల సీజన్లో రైతుల పంటలు ఎర్రబడి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ సరిపడా యూరియా అందించడంలో భూపాలపల్లి జిల్లా ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేసి తక్షణమే ఈ కాటారం డివిజన్ ప్రాంత రైతులకు సకాలంలో యూరియా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# వినాయకుని పూజలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో మంగళవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యాలయంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల మండపంలో గణనాథునికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అందరికీ వినాయకుని ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడిన ఆయన పర్యావరణహిత గణేశులనే ప్రతిష్ఠించుకోవాలని, జిల్లా ప్రజల శుభకార్యాలు సదా సఫలమయ్యేలా గణనాయకుడి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. గణేశుని దీవెనలతో అన్ని విఘ్నాలు తొలగి ప్రజలు సుఖ శాంతులు, సౌభాగ్యాలతో విరాజిల్లాలని, అభివృద్ధిలో జిల్లా రోల్ మోడల్ గా నిలవాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, సిపిఓ బాబూరావు, సి సెక్షన్ ఎఓ ఎన్ శ్రీనివాస్, ఈడీఎం శ్రీకాంత్, ఐడిఓసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ మహా;** జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూసేకరణ పురోగతి, గుండు చెరువు, ఖిలా వరంగల్, నిర్వాసితులకు పరిహారం, చెల్లింపు, పర్యాటక ప్రదేశంగా ఉరుసుగుట్ట అభివృద్ధి,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో గ్రీనరీ, చెరువులకు ఎఫ్టిఎల్ ల ఏర్పాటు తదితర అంశాల పురోగతిని సమీక్షించి సమర్థ నిర్వహణకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ రాంప్రసాద్, ఈఈ కిరణ్ కుమార్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, ఎస్ ఇ ఎన్పిడిసిఎల్ గౌతమ్ రెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, కుడా పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఉర్సు గుట్ట వద్దగల రంగ సముద్రం చెరువును పరిశీలించి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయుటకు తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కుడా అధికారులను ఆదేశించారు. నగర ప్రజలు సాయంత్రం వేళల్లో సేద తీర్చుటకు గాను రంగసముద్రం చెరువు నకు రోడ్డు వెంబడి ఆనుకొని రోడ్డువైపు వాకింగ్ ట్రాక్, సీటింగ్, తదితర ఏర్పాటు చేస్తూ రంగసముద్రం చెరువు నుండి రంగాలీల మైదానం వరకు అనుసంధానం చేస్తూ రంగాలీల మైదానంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

కమిషనరేట్ పరిధిలో

# భారీగా గంజాయి పట్టివేత

**స్వాధీన పరుచుకున్న గంజాయి మొత్తం 763.845 కిలోలు**

**వివరాలు వెల్లడించిన వరంగల్ పోలీస్ కమిషనర్**




**హన్మకొండ మహా;** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 763.845 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను పట్టుకున్న తీరు, నిందితుల వివరాలను వెల్లడించారు. వివరాల్లోకెళ్తే.... ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నమ్మదగిన సమాచారంతో డ్రగ్ కంట్రోల్ టీం తో పాటు వరంగల్ ఖానాపూర్ ఎస్సై చిలకమ్మ నగర్ దాటిన తర్వాత ఎడమవైపు ఉన్న చిలుకల గుట్ట ప్రాంతంలో తెల్లని బస్తా సంచులు గుట్ట పై నుంచి కిందకు దించుతున్నారని సమాచారం రాగా, డ్రగ్ కంట్రోల్ టీం, ఖానాపూర్ ఎస్సై తన సిబ్బంది తో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లగా అక్కడ నలుగురు వ్యక్తులు నాలుగు గంజాయి సంచులు, ఒక నెంబర్ ప్లేట్ లేని పల్సర్ టూవిల్లర్ ఉండగా, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని పంచుల సమక్షంలో ఆ నలుగురిని విచారణ చేయగా వారు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.. అందాల పాండు రెడ్డి పాండు నాయుడు, గుల్లారి మునిరాజ్, తండ్రి జగన్నాథ్, కొప్పు కోటయ్య, తండ్రి సన్నాసి రావు భూక్య సాయికుమార్ సాయి, తండ్రి నాగులు గంజాయి విక్రయిస్తూ రవాణా చేస్తున్న క్రమంలో వీరు పట్టు పడ్డారని వీరు కూలీ వ్యవసాయం పనులు చేయడం వలన వచ్చే డబ్బులు జీవనానికి సరి పోకపోవడంతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే కాంక్షతో గత కొన్ని రోజుల నుండి రమేష్ గిల్ల మడుగు కు, మజ్జి కృష్ణ ఇద్దరు గంజాయిని అమ్ముతుంటారు. వీరు చెప్పిన విధంగా గంజాయిని వాహనం లోడ్ చేస్తే వారికి ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇస్తానని చెప్పగా, పాండు రెడ్డి, మునిరాజ్, కోటయ్య, నాయేని రమేష్ లు సరే ఒప్పుకోని, గత కొంతకాలంగా వాళ్లు చెప్పిన స్థలంలో చెప్పిన విధంగా గంజాయి వెహికల్ లోడ్ చేసేవారు. దానికి గాను ఒక్కొక్కరికి 10,000/ రూపాయలు ఇచ్చేవారని తెలిపారు. అంతేకాకుండా గుట్ట పైన ఇంకా 19 గంజాయి మూటలు ఉన్నాయని తెలిపి వారితో పాటు గుట్ట పైకి వెళ్తే గంజాయి నిలువ చేసిన ప్రాంతాన్ని చూపిస్తామని వారు తెలుపగా పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి స్వాధీన పరుచుకున్న మొత్తం 23 సంచులలో గంజాయి బరువు మొత్తం 763.845 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్న దీని విలువ కిలోకు సుమారు 50,000వేల చొప్పున మొత్తం గంజాయి 3,81,92,250 కోట్లు ఉంటుందని అలాగే నేరస్తుల పై తదుపరి చట్టరీత్యా చర్యల నిమిత్తం కేసు నమోదు చేసామని సీపీ తెలిపారు. భారీ మొత్తంలో గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, డ్రగ్స్ కంట్రోల్ టీం ఇన్స్ స్పెక్టర్ సతీష్, ఆర్ఐ శివకేశవులు,ఏఏ ఓ సల్మాన్ పాషా, ఆర్ ఎస్ఐ లు పూర్ణ చందర్, మనోజ్, నాగరాజు, ఏఎస్ ఐ సుబ్బిరామిరెడ్డి, కానిస్టేబుళ్లు నజీర్ అహ్మద్, రజాన్ పాషా, రబ్బానీ, అమరేశ్వర్, రాజ్ కుమార్, జావీద్, రమేష్, సృజన్, బాలాజీ, రాంచందర్ లను పోలీస్ కమిషనర్ ఈ సందర్భంగా అభినందించారు.

# సివిల్ సర్వీసెస్ ఉద్యోగులకు 9,10 తేదీల్లో క్రీడల పోటీలు

**భూపాలపల్లి, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ) ఉద్యోగులకు భారత ప్రభుత్వము ప్రతి సంవత్సరం అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొనాలనుకునే అభ్యర్థులు ఈ నెల 9,10 వ తేదీలలో హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని ఎంపిక కావాలి. వివిధ క్రీడా పోటీల లో సెలెక్షన్స్ ఉంటాయి . 1.అథ్లెటిక్స్(మెన్ & విమెన్) 2.క్రికెట్ (మెన్) 3.చెస్(మెన్ & విమెన్)4. క్యారమ్ (మెన్ & విమెన్) 5.హాకి (మెన్ &విమెన్) 6.పవర్ లిఫ్టింగ్(మెన్ & విమెన్) 7. స్విమ్మింగ్(మెన్ & విమెన్) 8. టేబల్ టెన్నిస్ (మెన్ & విమెన్) 9.వాలి బాల్ (మెన్ & విమెన్) 10.వెయిట్ లిఫ్టింగ్ (మెన్ & విమెన్) 11.బెస్ట్ ఫిసిక్ 12.రెస్లింగ్ (మెన్ & విమెన్) 13.ఖో ఖో (మెన్ & విమెన్) 14.యోగా(మెన్ & విమెన్). 15. లాన్ టెన్నిస్ (మెన్ & విమెన్) 16. బాస్కెట్ బాల్ (మెన్ & విమెన్) 17. షటిల్ బ్యాడ్మింటన్ (మెన్ & విమెన్) 18.కబడ్డీ (మెన్ & విమెన్).19.ఫూట్ బాల్ (మెన్). జిల్లాలో ఆసక్తి గల సివిల్ సర్వీసెస్(ప్రభుత్వ ఉద్యోగులు) ఉద్యోగులు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయము రూమ్ No.F25/A, జిల్లా కార్యాలయాల సముదాయము, మంజూర్ నగర్, భూపాలపల్లి లో ఈ నెల 5 వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటల లోపు సంప్రదించినచో జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు క్రీడాకారులను పంపిస్తారు.కావున జిల్లాలో ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా యువజన క్రీడల అధికారి చిర్ర రఘు ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నో. 9618011096,8125113132 లను సంప్రదించగలరు.

# కేసుల దర్యాప్తు వేగంగా, పారదర్శకంగా చేయాలి


**ఎస్పీ కిరణ్ ఖరే**




**భూపాలపల్లి, మహా :** కేసుల దర్యాప్తు వేగంగా, పారదర్శకంగా చేయాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం చిట్యాల పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ గదిని ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే స్టేషన్ పరిసరాలను సమగ్రంగా పరిశీలించి, సిబ్బందిని వివిధ అంశాలపై మార్గనిర్దేశం చేశారు. తనిఖీలో భాగంగా స్టేషన్ రికార్డులు,కేసుల రిజిస్టర్లు, ఎఫ్ఐఆర్ పుస్తకాలు, సీజ్ రికార్డులు, గస్తీ పుస్తకాలు, స్టేషన్ డైరీ ఇతర పత్రాలను సవివరంగా పరిశీలించారు. తనిఖీ అనంతరం పోలీస్ స్టేషన్‌లో నిర్మించిన రిసెప్షన్ రూంను ప్రారంభించారు. ప్రజలు సులభంగా ఫిర్యాదులు నమోదు చేసుకునే విధంగా, స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందించేలా రిసెప్షన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. తదుపరి స్టేషన్ ప్రాంగణంలో వనమహోత్సవం,కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, నాటి మొక్కలను సంరక్షించడం కూడా బాధ్యతగా తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ.సంపత్ రావు,సీఐ. మల్లేష్ యాదవ్, ఎస్ఐ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ వర్ధంతి వేడుకలు

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**




**హన్మకొండ మహా;** హనుమకొండ నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రజాహిత పాలనకు సంకేతంగా నిలిచిన స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నేతలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఘటించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం.. ములుగు రోడ్డు జంక్షన్ మరమ్మత్తు పనుల పరిశీలిన ప్రజా రవాణాకు ఇబ్బందులు కలగకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ములుగు రోడ్డు జంక్షన్ లో అస్తవ్యస్తంగా మారిన రోడ్డుపై ఇటీవల ఏర్పడిన గుంతలు, పాక్షికంగా దెబ్బతిన్న రహదారుల పై శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ములుగు రోడ్డు వద్ద గుంతల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అనవసరమైన ఇబ్బందులు కలగకుండా, రహదారి మరమ్మతులను వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా, కూడలిలో రోడ్డు విస్తరణ, సీసీ రోడ్డు ఏర్పాటు అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇవి శ్రీనివాస్ రావు, టీపీసీసీ మెంబెర్ బత్తిని శ్రీనివాస్ రావు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయ సురేందర్,మాజీ కార్పొరేటర్ అబుబకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు,రెడ్ క్రాస్ సభ్యులు బిల్లా రమణ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు సంగీత్ నాయకులు మామిడిశెట్టి రాజు,కమల్,వరుణ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## యంఈఓకు శుభాకాంక్షలు తెలిపిన వడుప్స వరంగల్ జోన్ ప్రతినిధులు



**వరంగల్ మహా;** వరంగల్ మండల ఎంఈఓ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ వెంకటేశ్వర్ రావు ను మంగళవారం మట్టెవాడ లోని వారి కార్యాలయంలో వడుప్సా (ట్రస్మా) వరంగల్ జోన్ అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కూచన క్రాంతి మాట్లాడుతూ బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారికి వివరించడం జరిగిందని ఇందుకు వారు తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వడుప్సా (ట్రస్మా)వరంగల్ జిల్లా కోశాధికారి ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్, జిల్లా సలహాదారులు పొన్నోజు చక్రపాణి, జిల్లా అకాడమిక్ కన్వీనర్ మడిపల్లి రాజు, వరంగల్ జోన్ కార్యదర్శి వేల్పుగొండ శ్రీనివాస్, కోశాధికారి కూరపాటి మోహన్, సలహాదారులు కొడిమెల రవి ,జోన్ ప్రతినిధులు నందాల చందర్ బాబు,మార్త. యుగంధర్ రాజు, కూచన విశ్వేశ్వర్, చెన్నూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి ప్రశాంత్ రెడ్డి



**హన్మకొండ మహా;** మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గణపతి నిమజ్జనం ఏర్పాట్లను కాజీపేట్ ఏసీపి ప్రశాంత్ రెడ్డి, స్థానిక మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ తో పాటు వివిధ శాఖల అధికారుల తో కలిసి సల్ల చెరువును సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని విలువైన సూచనలు చేశారు. ఇందులో భాగంగా అవి వన్ వే ట్రాఫిక్, లైటింగ్, సీసీ కెమెరాల ఏర్పాట్లు, లోతు ప్రదేశాల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డు, ప్రథమ చికిత్స విభాగం, రోడ్డు కు ఇరువైపులా బారికేడ్, జేసీబి, క్రేన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని భక్తులను నిమజ్జనం దృష్టిలో ఉంచుకుని ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అన్ని విభాగాలు సమిష్టిగా పనిచేసి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని సూచించారు.

# కాకతీయ మెగా టెక్స్ టైల్ సందర్శనకు అనుమతివ్వాలి

**ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి నల్ల చంద్రశేఖర్**




**వరంగల్, మహా;** కాకతీయ మెగా టెక్స్ టైల్ పరిశ్రమల సందర్శనకు అనుమతించాలని ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి నల్ల చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మోర్తాల చందర్ రావు అన్నారు. వరంగల్ వెంకట్రామ జంక్షన్ వద్ద గల ఎంసీపీఐ కార్యాలయంలో మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సింగతి సాంబయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎన్నో వాగ్దానాలతో సంగెం వద్ద ఏర్పాటు చేసిన కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ నుంచి వెలువడుతున్న వ్యర్థాల వల్ల ఆ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నిజ నిర్ధారణకు మీడియా సమక్షంలో పరిశ్రమ పరిశీలన, సందర్శనకు అనుమతించాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా గీసుకొండ, సంగెం మండలాల సరిహద్దు గ్రామాలైన శాయంపేట చింతలపల్లి గ్రామాల శివారులలో గతంలో ఇచ్చిన హామీ మేరకు భూ నిర్వాసితులైన ఒక్కో రైతు కుటుంబానికి ఒక ఉద్యోగం ఇస్తామని భూములకు మంచి ధరలు ఇస్తామని నమ్మబలికి గత ప్రభుత్వం సుమారు 1350 ఎకరాల భూమిని సేకరించిందన్నారు. దాదాపు రూ. రెండువేల కోట్ల రూపాయల ప్రజాధనంతో ఆ భూములను రోడ్లు డ్రైనేజీలు విద్యుత్తు సౌకర్యం లాంటి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి పరిచి కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్భాటం చేశారని పేర్కొన్నారు. టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటయితే ఉపాధి అవకాశాలు వస్తాయని భూముల ధరలు కూడా పెరుగుతాయని గత ప్రభుత్వం నమ్మబలికిందని ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మోర్తాల చందర్ రావు అన్నారు. రైతుల పత్తి పంటకు మెరుగైన ధరలు లభిస్తాయని బ్రహ్మాండంగా ప్రచారం చేశారన్నారు. ఈ పరిశ్రమలలో పనుల కోసం వెళ్ళిన కార్మికులు ఐదు ఆరు నెలలు పనిచేయగానే అనారోగ్యానికి గురై పని మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బీహార్, ఛత్తీస్ గడ్ , ఒరిస్సా రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు విధిలేక పని చేస్తున్నారని, స్థానికులు 10 శాతానికి మించి పని చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో నిజానిజాలు తెలుసుకునేందుకు ఎంసీపీఐ ప్రతినిధి బృందాన్ని, మీడియా మిత్రులను వెంటబెట్టుకుని వస్త్ర పరిశ్రమల సందర్శనకు అనుమతిప్పించాలని గత నెల 11న కలెక్టర్ కు విజ్ఞప్తి చేశామన్నారు. పరిశ్రమల జెడ్ ఎం తో మాట్లాడి అనుమతి ఇప్పిస్తామని కలెక్టర్ చెప్పారని తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి అనుమతులు ఇప్పించకపోవడంతో మరింత అనుమానాలకు బలం చేకూర్చినట్టు అనిపిస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని టెక్స్ టైల్ పరిశ్రమలలో ఏం జరుగుతుందో పరిశీలించేందుకు అనుమతి ఇప్పించాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సింగతి సాంబయ్య, మోర్తాల చందర్ రావు, పానుగంటి నరసయ్య,మాదం తిరుపతి, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేష్ నాయక్, ఎంసీపీఐ నాయకులు బాషిపాక రమేష్, ముత్తయ్య, బిట్ల సమ్మయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి మహా :** ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల, వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఎమ్మెల్యే కు పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది మరియు విద్యార్థులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే తరగతి గదుల్లో కలియ తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పాఠశాల గ్రౌండ్లో వర్షపు నీరు నిలుస్తుందని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అట్టి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థుల వసతి గృహంలో వేడినీళ్ల కొరకు గ్లీజర్, దోబీ ఘాట్ కావాలని అడగ్గా, వెంటనే ఎమ్మెల్యే సంబంధిత శాఖ ఏఈ జీవన్ కుమార్ కు ఫోన్ చేసి అట్టి పనులకు అవసరమైన ఎస్టిమేట్స్ తయారు చేయాలని కోరారు. వీలైనంత త్వరగా అట్టి పనులను ప్రారంభించి, పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు పెడుతున్న భోజనం బాగుందని ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. పప్పు కూర, సొరకాయ కూర, చారు, పెరుగు అన్నీ కూడా బాగున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు.

## నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### సీపీకి వినతిపత్రం అందజేసిన ఐజేయూ నాయకులు



**హన్మకొండ మహా;** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నిధులు దుర్వినియోగం చేసిన పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు లపై పెట్టిన కేసు విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని అలాగే ఈ కేసు విచారణలో జాప్యం చేస్తున్న పోలీసు అధికారుల పై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని తక్షణమే నిధులు రికవరి చేసి ప్రెస్ క్లబ్ అక్కౌంట్ కు జమ చేయించాలని మంగళవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులతో కలిసి ఐజేయూ రాష్ట్ర నాయకులు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతి సింగ్ కు వినతిపత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన కమిషనర్ పోలీసు అధికారులను తక్షణమే కేసు దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె, ఐ జెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడి పెల్లి మధు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు నల్లాల బుచ్చి రెడ్డి, కొండెం రవీందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండెం వేణుమాధవ్, జిల్లా కార్యదర్శి తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య. బండారి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

- రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలి



**హన్మకొండ మహా;** వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఓపి, గర్భిణీలు, బాలింతలకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులు సరిపోల్చి చూసిన అనంతరం రికార్డులలో సమగ్ర వివరాలు నమోదు చేయకపోవడం పై సిబ్బందిని కలెక్టర్ మందలించారు. ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడం పై కలెక్టర్ ఆరా తీయగా తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు ల్యాబ్ టెక్నీషియన్ డిప్యూటేషన్ పై పంపించినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కలెక్టర్ కు తెలిపారు. ఇలా అయితే రోగులకు వైద్య పరీక్షలను ఎలా నిర్వహిస్తున్నారని డిఎంహెచ్వో ను కలెక్టర్ ప్రశ్నించగా వారంలో రెండు రోజులపాటు ( సోమ, శుక్రవారాలు) స్టాఫ్ నర్స్ ద్వారా రక్త నమూనాలను సేకరించి వాటిని తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు పంపిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య వివరణ ఇచ్చారు. అదేవిధంగా వడ్డేపల్లిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, వడ్డేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాలిక, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను అడ్డుకోవాలి

### నన్నపునేని అధ్యక్షతన భారీ నిరసన చేపట్టిన బారాసా శ్రేణులు



**వరంగల్ మహా;** బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలు సీబీఐ విచారణ నిర్ణయానికి వ్యతిరేకంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం నన్నపునేని మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టు, రైతుల ప్రాణాధారమని కేసీఆర్ నిర్మించిన ఈ ప్రాజెక్టు వల్ల లక్షల ఎకరాలు సస్య శ్యామల మయ్యాయని రైతుల చెమటతో పండిన పంటలను చూసి కాంగ్రెస్ పార్టీ ఓర్వలేక ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైతుల మేలును పక్కన పెట్టి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తొత్తుగా మారి కాళేశ్వరం ప్రాజెక్టు పై కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ విచారణ పేరుతో ప్రాజెక్టును కేంద్రానికి తాకట్టుపెట్టి, రాష్ట్ర గౌరవాన్ని, రైతుల భవిష్యత్తును రాజకీయాల బలి పీఠం పై ఉంచుతున్నారని ఇది క్షమించరాని తప్పని కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతుల ఆస్తి అని దీన్ని రేవంత్ చేతిలో బలి కానివ్వమని అప్పుడు బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ రైతు పక్షాన నిలిచిందని, ఎప్పటికీ నిలుస్తుందని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడే వరకు, తెలంగాణ రైతు భవిష్యత్తు సురక్షితం అయ్యే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జ్ లు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వర్తక సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**వరంగల్ మహా;** వరంగల్ నగరం పోచమ్మ మైదాన్ లోని దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హోమాలు ప్రత్యేక పూజలతో పాటు తొమ్మిది రోజుల పాటు దాతల సహకారంతో నిత్యాన్నదానం, అలాగే సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేసారు. మంగళవారం 6వ రోజు 450 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం శాశ్వత అధ్యక్షుడు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, వర్తక సంఘం ప్రతినిధులు, సభ్యులు, దాతలు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి భారీ బందోబస్తు

### నిమజ్జనం ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలి
### వరంగల్ సబ్ డివిజన్ ఏఎస్పి శుభమ్



**వరంగల్ మహా;** వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు ఈనెల 5వ తేదీ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్లను వరంగల్ సబ్ డివిజన్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శుభమ్ ప్రకాష్ మంగళవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వరంగల్ నలుమూలల నుండి విగ్రహాలను నిమజ్జనం కోసం తీసుకువచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మరింత పోలీస్ నిఘా పెంచాలని అధికారులకు శుభం ప్రకాష్ ఆదేశించారు. ముఖ్యంగా క్రేన్ల సహాయంతో విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేసేటప్పుడు, ప్రజలు నీటిలోకి దిగకుండా చూడాలని సిబ్బంది పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత అధికారులతో కలిసి చెరువుల వద్ద పోలీస్ అధికారులు స్వయంగా పర్యవేక్షించాలని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే సుజాత, ఇంతేజార్గంజ్ ఇన్స్పెక్టర్ ఎంఏ షకూర్ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## అకాల వర్షా ల వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందజేస్తాం

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల, మహా :** అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందజేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం సుందర శాల గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన ముంపకు గురై పంట నష్టపోయిన పొలాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించేందుకు వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా గత 5 సంవత్సరాల నుండి రైతులు పంట నష్టపోతున్నారని, గత సంవత్సరం కూడా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం జరిగిందని వెల్లడించారు. చెన్నూరు ప్రాంతంలో ప్రాజెక్టు లేని సమయంలో కూడా రైతులు సాధారణం కంటే 70 శాతం అధికంగా పంట దిగుబడి సాధించారని, ఇలాంటి సందర్భంలో ఈ సంవత్సరం పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసే విధంగా నష్టపరిహారం అందిస్తామని పేర్కొన్నారు. సుమారు 200 ఎకరాల మేర పంట నష్టం జరిగినట్లు రైతులు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకురాగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో స్పష్టమైన నివేదికలు రూపొందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. దుగ్నేపల్లి గ్రామపంచాయతీలోని పెద్దగూడెం, నారాయణపూర్ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాల వరకు అమలు చేస్తుందని తెలిపారు.

గ్రామంలో నీటి అవసరాలను తీర్చేందుకు బోర్ వెల్ లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని, వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో పాటు ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## బెల్లంపల్లి పట్టణ రోడ్డు విస్తరణను కుదించాలి

### మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ కు వినతి



**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి పట్టణంలోని పలువురు వ్యాపారులు తోపాటు ఎల్ల యజమానులు సైతం మున్సిపల్ పాలకవర్గంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను కుదించాలని మంగళవారం రోజు బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో 60 ఫీట్ల రోడ్డును చేపట్టేందుకు మున్సిపల్ పాలకవర్గం సిద్ధమవుతున్న వేళ తాము జీవనోపాధితో పాటు ఇళ్లను కోల్పోవాల్సి వస్తుందని 30 నుండి 40 ఫీట్ల రోడ్లకు నిర్మాణం చేపట్టేలా దృష్టి సారించాలని వినతి పత్రాన్ని అందజేసినట్లు వారు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి కోసం చేపడుతున్న పనులలో రోడ్డు విస్తరణ ముఖ్య భాగంగా నిలిచిన తరుణంలో ఇలా వ్యాపారుల నుండి వినతులు రావడం గమనార్హం. సంబంధిత విషయంలో అధికారులు ఏ మేరకు నిర్ణయించి రోడ్డు విస్తరణ పనులను కొనసాగిస్తారా లేదా అనేది పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

## మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా నియామకం



**మందమర్రి, మహా :** మంచిర్యాల జిల్లా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) అధ్యక్షునిగా మందమర్రి పట్టణానికి చెందిన యం. డి. రహిమత్ ఖాన్ ను నియమిస్తూ ఆర్.పి.ఐ. (ఎ) పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్ వెల్లడించారు. మంగళవారం మందమర్రి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా నాయకత్వం స్థానిక సమస్యలపై పోరాడూతు ప్రజల పక్షాన ఉండాలని నాయకులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. జిల్లాలోని ప్రతి మండలం, గ్రామాలల్లో కమిటీలు వేయాలని స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు నాయకులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సమస్యల పరిస్కారానికి అధికారుల దృష్టికి తీసుకెల్లాలని నాయకులను కోరారు. జిల్లా కార్యదర్శిగా, కాసిపేట మండలం, కోమటి చేనుకు చెందిన దర్శనాల వెంకటస్వామిని నియమించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదిష్టానం పిలుపు మేరకు నాయకులను, కార్యకర్తలను సమాయత్తం చేసి ప్రజా సమస్యలపైన అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తానని రహిమత్ ఖాన్ అన్నారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు నా శక్తి వంచన మేరకు పార్టీని ముందుకు నడిపిస్తానని రహమత్ ఖాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న నాయకులు జిల్లా ఇంచార్జీ, పులిపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు, యం. డి. యాకుబ్, మామిడిపెల్లి ప్రకాశ్, లక్కాకుల శ్రీనివాస్,భారతపు తిరుపతి, చక్రపాణి, కన్నూరి క్రిష్ణ, దుర్గం సతీష్ లు ఉన్నారు.

## జిల్లాలో 30వ పోలీస్ యాక్ట్ అమలు - ఎస్పీ



**ఆదిలాబాద్ మహా :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెప్టెంబర్ 30 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30పోలీస్ ఆక్ట్ 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## అర్హులైన నిరుపేదలకు రెండు పడకల గృహాలు

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**మందమర్రి, మహా :** అర్హులైన నిరుపేదలకు రెండు పడకల గృహాలు అందిస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ సింగరేణి ఆఫీసర్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, అధికారులతో కలిసి హాజరై లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గత 10 సంవత్సరాలుగా అర్హులకు అందని రేషన్ కార్డులను తమ ప్రభుత్వం అందించిందని వెల్లడించారు. 500 రూపాయలకు రాయితీ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం మా ఘనతని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందిస్తున్నామన్నారు రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో 20వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేసి, పంట సాగుకు ముందే పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని, సాగు దశకు అనుగుణంగా రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు కార్యచరణ ప్రకారం యూరియా, ఇతర ఎరువులను అందించాలని, రైతులకు విక్రయించిన వాటికి సంబంధించి రసీదులు జారి చేయడంతో పాటు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఇటీవల అక్రమ రవాణా జరుగుతున్న వాహనాన్ని పట్టుకొని కేసులు నమోదు చేయడం జరిగిందని, ఫర్టిలైజర్ డీలర్లు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు, సాగు చేస్తున్న భూమి వివరాలు, ఆధార్ అనుసంధానం ప్రకారం అధిక మొత్తంలో యూరియా, ఇతర ఎరువుల కొనుగోలు చేసినట్లయితే వివరాలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్లను అర్హులకు మాత్రమే అందిస్తామని, ఉద్యోగులు, ఇండ్లు కలిగిన వారు, అనర్హులకు కేటాయించడం జరుగదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని, బిల్లులు మంజూరు చేసేందుకు రెడీగా ఉందని వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 3 వేల ఇందిరమ్మ ఇండ్లకు 1 లక్ష రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు.



## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

**ఆదిలాబాద్ మహా :** వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజా జీవితాల్లో అమూల్యమైన మార్పులు తీసుకొచ్చాయని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. నేరడిగొండ మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలతో, బడి ఈడు పిల్లల నుండి పండు ముసలివారి వరకు సంక్షేమ సారథిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు ఆ దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మనకు దూరం ఉన్నా, వారి పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఎప్పటికి కలకాలం నిలిచి ఉంటారని కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి,బోథ్ మాజీ ఎంపీటీసీ కుర్మా మహేందర్,ఇచ్చోడ మాజీ ఎంపీటీసీ జాహిద్,సీనియర్ నాయకులు బొజ్జా సాయన్న, ఆసిఫ్ ఖాన్, మురళి గౌడ్, రమేష్, భీమరాజ్ గౌడ్, యండి సద్దాం, మౌలానా, కేవల్, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి



**ఆదిలాబాద్ మహా :** వైఎస్ఆర్ సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుడిపల్లె నగేష్ అన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం లో వైఎస్ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన పార్టీ శ్రేణులు వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఆయన సేవలను స్మరించుకున్నారు. వైఎస్ఆర్ ప్రజల కోసం చేసిన త్యాగాలు, సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజల జీవితాల్లో అనుసంధానమై ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.వైఎస్ఆర్ పాలన సామాన్యుడికి ఒక ఆశగా నిలిచిందన్నారు. ఆరోగ్యశ్రీ నుంచి ఫీజు రీయింబర్స్మెంట్ వరకు ఎన్నో పథకాల ద్వారా లక్షలాది మందికి లబ్ది చేకూర్చారన్నారు. ఆదిలాబాద్ లో రిమ్స్, మత్తడివాగు లాంటి ప్రాజెక్టులు ఆయన పుణ్యమే అన్నారు. వైఎస్ఆర్ ఆశయాలే తమకు మార్గదర్శకమని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిగంబర్ రావు పాటిల్, గిమ్మ సంతోష్, సుధాకర్ గౌడ్,రఫీక్, రాంరెడ్డి, అజయ్, సాహెబ్ రావు, లింగన్న,ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి

### భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎమ్మెల్యే జీఎస్సార్ సమీక్షా సమావేశం..



**భూపాలపల్లి, మహా :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం, ఖాళీగా ఉన్న సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైద్య సిబ్బందితో సౌకర్యాలు కల్పన, సిబ్బంది నియామకం, మెరుగైన వైద్య సేవలకు అధునాతన పరికరాలు ఏర్పాటు తదితర అంశాలపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైద్యులు నిబద్ధతతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తద్వారా జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ అత్యంత ప్రధానమని స్పష్టం చేశారు. 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి అవసరమైన సిబ్బంది నియామకానికి, పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఓజీ కొత్త గ్లింప్స్.. విలన్ పాత్ర పరిచయం

'ఓజీ' సినిమా నుంచి కొత్త గ్లింప్స్ రిలీజ్ చేశారు. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉదయం.. కారుపై ఓజీ కూర్చున్న ఓ కొత్త లుక్ రిలీజ్ చేశారు. ఇప్పుడు గ్లింప్స్ వీడియో విడుదల చేశారు. ఇందులో విలన్ పాత్రధారిని పరిచయం చేశారు. అతడి పాత్ర పేరు ఓమి. బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ ఈ రోల్ చేశాడు. సదరు పాత్రతో గ్లింప్స్ చివరలో హ్యాపీ బర్త్ డే ఓజీ అని చెప్పించారు. అంతా బాగానే ఉంది గానీ పవన్ పుట్టినరోజు సందర్భంగా అతడిని హైలైట్ చేసే గ్లింప్స్ లాంటిది పడితే అభిమానులు కాస్త ఖుషీ అయ్యేవారు. అలా కాకుండా హీరో కంటే విలన్ పాత్రకు ఎక్కువ ఎలివేషన్స్ ఇచ్చేలా గ్లింప్స్ రిలీజ్ చేయడం కాస్త విచిత్రంగా అనిపించింది. ఎప్పటిలానే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ బాగున్నాయి. పవన్ కల్యాణ్ హీరోగా నటించిన ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాని ఈ నెల 25న థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. సుజీత్ దర్శకుడు కాగా తమన్ సంగీతమందించాడు. డీవీవీ దానయ్య నిర్మాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ఈ సినిమాకు అభిమానుల్లో బజ్ గట్టిగానే ఉంది. పవన్ గత చిత్రం 'హరిహర వీరమల్లు' దారుణంగా ఫెయిల్ అవడంతో ఈ మూవీపై ఫ్యాన్స్ బోలెడు ఆశలు పెట్టుకున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి?



## అందుకే తెలుగు సినిమాలకు రూ. 1000 కోట్లు వస్తున్నాయి : శివ కార్తికేయన్

''నా సినిమాలు 'రెమో', 'వరుణ్ డాక్టర్', 'కాలేజ్ డాన్', 'మహావీరుడు', 'అమరన్' చిత్రాలను తెలుగు ప్రేక్షకులు బాగా సపోర్ట్ చేశారు. ఇప్పుడు 'మదరాసి'(Madharaasi ) సినిమాను కూడా ఆదరించాలి. విజయం కంటే మీరు (ప్రేక్షకులు) చూపించే ప్రేమే నాకు చాలా ప్రత్యేకం'' అని శివ కార్తికేయన్ చెప్పారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శివ కార్తికేయన్ , రుక్మిణీ వసంత్ జోడీగా నటించిన చిత్రం 'మదరాసి'. శ్రీలక్ష్మీ మూవీస్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 5న విడుదల కానుంది. హైదరాబాద్‌లో నిర్వహించిన 'మదరాసి' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శివ కార్తికేయన్(Sivakarthikeyan) మాట్లాడుతూ- ''చిరంజీవి, మహేశ్‌బాబుగార్లను డైరెక్ట్ చేసిన మురుగదాస్‌గారితో సినిమా చేయడం సంతోషంగా ఉంది. మా నిర్మాత తిరుపతి ప్రసాద్‌గారు మంచి కంటెంట్ కోసం ఎంతైనా ఖర్చు చేస్తారు. నిర్మాతగా ఆయనలో ఆ క్వాలిటీ నాకు చాలా ఇష్టం..



అందుకే తెలుగులో తరచుగా వెయ్యికోట్ల కలెక్షన్స్ రాబడుతున్న చిత్రాలు వస్తున్నాయి'' అని చెప్పారు. ''మా సినిమా ఆరంభంలో రుక్మిణి అప్‌కమింగ్ హీరోయిన్ . కానీ, ఇప్పుడు ఎన్టీఆర్- ప్రశాంత్‌నీల్ సినిమా, యశ్ 'టాక్సిక్', రిషబ్ శెట్టి 'కాంతార' ప్రీక్వెల్ వంటి చిత్రాలు చేస్తున్నారు'' అని నిర్మాత ఎన్వీ ప్రసాద్ తెలిపారు. ''మదరాసి' నాకు చాలా ప్రత్యేకం'' అన్నారు రుక్మిణీ వసంత్.



## అనుష్క శర్మను ఉద్దేశించి మృణాల్ కామెంట్స్..


బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ మళ్లీ ట్రోలింగ్‌కి గురవుతుంది. కొద్ది రోజుల క్రితం బిపాషా బసుపై చేసిన వ్యాఖ్యల కారణంగా మృణాల్ ట్రోలింగ్‌కు గురైన విషయం తెలిసిందే. దీంతో వ్యాఖ్యల పట్ల ఆమె క్షమాపణలు కూడా చెప్పింది. అయితే ఈ వివాదం సద్దుమణగకముందే అనుష్క శర్మను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల కారణంగా మరోసారి ట్రోలింగ్‌కు గురవుతున్నారు. ఒక ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. సల్మాన్ ఖాన్ నటించిన బ్లాక్ బస్టర్ 'సుల్తాన్' సినిమా ఆఫర్ మొదటగా తనకు వచ్చిందని.. అయితే ఆ సమయంలో తాను సిద్ధంగా లేకపోవడంతో ఆ సినిమాను తిరస్కరించానని మృణాల్ వెల్లడించారు. అయితే సుల్తాన్ సినిమా సూపర్ హిట్ అవ్వడమే కాకుండా.. అందులో నటించిన నటికి స్టార్‌డమ్‌ను తెచ్చిపెట్టింది. కానీ ఆ సినిమాలో నటించిన నటి ప్రస్తుతం సినిమాలు చేయడం లేదని.. కానీ తాను మాత్రం వరుసగా సినిమాలు చేస్తూ ప్రస్తుతం బిజీగా ఉన్నానని మృణాల్ తెలిపారు. అయితే మృణాల్ ఎవరి పేరు చెప్పనప్పటికీ నెటిజన్లు ఆమె వ్యాఖ్యలు అనుష్క శర్మను ఉద్దేశించి అని భావిస్తున్నారు. ఎందుకంటే 'సుల్తాన్' సినిమాలో అనుష్క శర్మ హీరోయిన్‌గా నటించారు. ఆ సినిమా తర్వాత అనుష్క కొన్ని సంవత్సరాల పాటు సినిమాలకు విరామం తీసుకున్నారు. ఈ వ్యాఖ్యల పట్ల నెటిజన్లు మృణాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమను తాము గొప్పగా చూపించుకోవడానికి వేరే నటిని కించపరచడం సరికాదని విమర్శిస్తున్నారు.



## అలా ఎందుకు చేస్తారని బాధపడుతుంటాను

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లకు ఎప్పటికప్పుడు ఏదో ఒక ఇబ్బంది ఎదురవుతూనే ఉంటుంది. మరీ ముఖ్యంగా లైంగిక వేధింపులు లాంటివి ఏదో మూల వినిపిస్తూనే ఉంటాయి. ఈ విషయమై అప్పుడప్పుడు పలువురు కథానాయికలు స్పందిస్తూనే ఉంటారు. తమ అభిప్రాయాల్ని చెబుతుంటారు. ఇప్పుడు హీరోయిన్ కృతి సనన్ అలాంటి ఓ విషయం గురించి మాట్లాడింది. హీరోయిన్లని చిన్నచూపు చూడటం కరెక్ట్ కాదని చెప్పుకొచ్చింది. 'సౌకర్యాల విషయంలోనే కాదు.. గౌరవించడంలోనూ చిన్నచూపు చూస్తుంటారు. హీరోలకు పెద్దకార్లు, లగ్జరీ రూమ్స్ ఇస్తారు. ఇది చాలా చిన్న విషయమే కావొచ్చు. కానీ అలా ఎందుకు చేస్తారని బాధపడుతుంటాను. కేవలం కార్లు, సౌకర్యాల గురించే కాదు మహిళలని తక్కువ చేసి చూడటం గురించి నేను మాట్లాడుతున్నాను. హీరోలతో సమానంగా గౌరవించడానికి మేం కూడ అర్హులమే. షూటింగ్ విషయంలోనూ ఇలానే జరుగుతోంది' 'హీరోలు సెట్స్‌కి ఆలస్యంగా వస్తారు. కానీ హీరోయిన్లు మాత్రం టైమ్ కంటే ముందే వెళ్లి వారి కోసం ఎదురుచూస్తూ ఉండాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు నన్ను ముందే సెట్స్‌కి రావాలని పిలుస్తారు. హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు. ఇలాంటి ఆలోచనా విధానంలోనే మార్పు రావాలి' అని కృతి సనన్ తన ఆవేదన బయటపెట్టింది. కృతి సనన్‌కి ఏయే సినిమాలు, హీరోలతో ఇలాంటి అనుభవం ఎదురైందో గానీ ధైర్యంగా బయటకు చెప్పింది. మిగతా హీరోయిన్లు మాత్రం కొందరు ఇలాంటి వాటికి సర్దుకుపోతూ ఉంటారు.

2023లో 'ఆదిపురుష్' మూవీతో పాన్ ఇండియా వైడ్ ప్రేక్షకుల్ని పలకరించిన కృతి సనన్.. తర్వాత ఓ నాలుగు చిత్రాలు చేసింది గానీ పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ప్రస్తుతం ఈమె చేతిలో రెండు చిత్రాలు ఉన్నాయి. అవికూడా అప్ కమింగ్ హీరోలతో చేస్తున్నావే. ఈమె స్టార్ హీరోలతో పనిచేసే చాలాకాలమైపోయింది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com